http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

సోమవారం 2 డిసెంబర్ 2024

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828



### ఏడాది గడువు ఇచ్చాం..

## అయినా ఇలా చేస్తే ఎలా

- సీఎం రేవంత్‌పై కిషన్‌రెడ్డి ధ్వజం
- కాంగ్రెస్ గ్యారెంటీలపై బీజేపీ చార్జ్‌షీట్ విడుదల
- వంద రోజుల్లో గ్యారెంటీలు అమలు చేస్తామని మాట తప్పారు
- ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని ఏడాది కాలంలో నెరవేర్చలేదు
- కాంగ్రెస్ పాలనపై ఏ ఒక్క వర్గం సంతోషంగా లేదు

హైదరాబాద్

బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనకు ఏమాత్రం తేడా లేదని కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ గ్యారెంటీలపై బీజేపీ ఆదివారం చార్జ్‌షీట్ విడుదల చేసింది. కాంగ్రెస్ గ్యారెంటీల గారడీ 6 అబద్ధాలు.. 66 మోసాల పేరుతో చార్జ్‌షీట్‌లో వివరించారు. ఈ సందర్భంగా బీజేపీ కార్యాలయంలో కిషన్‌రెడ్డి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విమర్శలు గుప్పించారు. వంద రోజుల్లో గ్యారెంటీలు అమలు చేస్తామని మాట తప్పారని మండిపడ్డారు. ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని ఏడాది కాలంలో నెరవేర్చలేదని ఆక్షేపించారు. కాంగ్రెస్ పాలనపై ఏ ఒక్క వర్గం సంతోషంగా లేదన్నారు. కాంగ్రెస్ విజయోత్సవాలు చూసి ప్రజలు ఆశ్చర్యపోతున్నారని చెప్పారు. - మిగతా3లో

### తెలంగాణను అప్పుల్లో

# ముంచారు



- సంక్రాంతి తర్వాత రైతు భరోసా ..రైతు భరోసాపై సీఎం రేవంత్ కీలక ప్రకటన
- ఇప్పటికే రైతు భరోసాపై కేబినెట్ సబ్ కమిటీ వేశాం
- అసెంబ్లీలో చర్చించి విధివిధానాలు ఖరారు చేస్తాం
- మారీచుల మాయ మాటలు రైతులు నమ్మొద్దు
- ప్రభుత్వ పాఠశాలల్లో సన్నబియ్యంతోనే భోజనం వడ్డించేలా ఆదేశాలు ఇచ్చాం
- ఈ ఏడాది కాలంలోనే 20వేల కోట్ల రుణమాఫీ చేశామని.. ఇది దేశంలోనే ఒక రికార్డు

హైదరాబాద్

రైతులకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుభవార్త తెలిపారు. రైతు భరోసాను కొనసాగిస్తామని అన్నారు. సంక్రాంతి తర్వాత రైతు భరోసా పైసలు వేస్తామని తెలిపారు. ఇప్పటికే రైతు భరోసాపై కేబినెట్ సబ్ కమిటీ వేశామని చెప్పారు. అసెంబ్లీలో చర్చించి విధివిధానాలు ఖరారు చేస్తామన్నారు. మారీచుల మాయ మాటలు రైతులు నమ్మొద్దని చెప్పారు. వరికి రూ.500 బోనస్ కొనసాగుతుందని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో సన్నబియ్యంతోనే భోజనం వడ్డించేలా ఆదేశాలు ఇచ్చామని అన్నారు. కేసీఆర్ హయాం లో తెలంగాణను అప్పులమయంగా చేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఇవాళ(ఆదివారం) రాష్ట్ర సచివా లయంలో మీడియా సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. 20వేల కోట్ల రుణమాఫీ చేశామని.. ే ఒక రికార్డు అని చెపా ్పరు. అసెంబ్లీలో విధి విధానాల పై చర్చించి సంక్రాంతి తర్వాత రైతు భరోసా ఇస్తామన్నారు. సన్నాలకు రూ. 500బోనస్ కొనసాగుతుందని స్పష్టం చేశారు. - మిగతా3లో

### బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు

- విశాఖలో నిరసనలు ఉద్రిక్తం
- బంగ్లాదేశ్ లో అరాచక పరిస్థితులు
- హిందువులపై దాడులు
- విశాఖ ఏయూ ఇంటర్నేషనల్ హాస్టల్ వద్ద హిందూ సంఘాల నిరసన
- ఆందోళనకారులను అరెస్ట్ చేసిన పోలీసులు

### లగచర్లలో భూ సేకరణ కోసం

## మరో నోటిఫికేషన్

- లగచర్లలో మల్టిపర్పస్ ఇండస్ట్రియల్ పార్క్ కోసం ప్రభుత్వం స్పీడ్
- ఇండస్ట్రియల్ పార్క్ భూసేకరణపై రేవంత్ రెడ్డి సర్కార్ దృష్టి
- తాజాగా దూద్యాల మండలంలో మరో 497 ఎకరాల భూసేకరణకు ఆదివారం ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ
- ఫార్మా విలేజ్ భూ సేకరణ కోసం గత ఆగస్టులో ఇచ్చిన నోటిఫికేషన్‌ను ప్రభుత్వం వాపస్

హైదరాబాద్

లగచర్లలో భూ సేకరణ కోసం తెలంగాణ ప్రభుత్వం మరో నోటిఫికేషన్ విడుదల చేసింది. లగచర్లలో మల్టిపర్పస్ ఇండస్ట్రియల్ పార్క్ కోసం ప్రభుత్వం స్పీడ్ పెంచింది. ఇండస్ట్రియల్ పార్క్ భూసేకరణపై రేవంత్ రెడ్డి సర్కార్ దృష్టి సారించింది. లగచర్లలో మొత్తం 497 ఎకరాల భూసేకరణకు నోటిఫికేషన్ జారీ చేసింది. 2013 భూసేకరణ చట్టం ప్రకారం బహిరంగ ప్రకటనను వికారాబాద్ జిల్లా కలెక్టర్ విడుదల చేశారు. నిన్న లఘచర్లలో 110.32 ఎకరాలు, పోలేపల్లి గ్రామంలో 71.89 ఎకరాల భూ సేకరణకు శనివారం నోటిఫికేషన్ - మిగతా3లో

## అలక వీడని షిండే..

- ఇంతకీ మహారాష్ట్ర సీఎం ఎవరు..?
- మహారాష్ట్ర ముఖ్యమంత్రి పేరుపై ఉత్కంఠకు తెరపడనుందా?
- మహారాష్ట్ర సీఎం ఎవరనేది ఇప్పట్లో ఖరారు కానప్పటికీ.. బీజేపీ నుంచి సీఎం అవుతారన్నదీ దాదాపు ఖాయంగా కనిపిస్తోంది
- సీఎం అభ్యర్థి ఖరారు కానప్పటికీ ప్రమాణస్వీకార తేదీ, స్థలం ఖరారయ్యాయి.





### భారత జనాభా వృద్ధిరేటుపై ఆందోళన

- ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్
- సంతానోత్పత్తి రేటు 2.1 శాతానికి మించి ఉండాలని ఆధునిక జనాభా శాస్త్రం చెబుతోంది
- జనాభా తగ్గుదల ఆందోళన కలిగించే అంశం
- సమాజంలో సంతానోత్పత్తి రేటు 2.1 శాతం కంటే తక్కువగా ఉంటే.. ఆ సమాజం ఎలాంటి సంక్షోభం అవసరం లేకుండానే భూమిపై మనుగడ అంతరించిపోయే ప్రమాదం

### బీజేపీ నేతలకు

# వార్నింగ్!



- కమలం ఎంపీలు, ఎమ్మెల్యేలకు క్లాస్
- ఇంటిని చక్కదిద్దే పనిలో ప్రధాని
- బీజేపీ నేతలిస్తున్న స్టేట్ మెంట్లు గ్లోబల్ ప్రచారంలా ఉన్నాయన్న చర్చ పొలిటికల్ సర్కిల్లోనే కాదు, ఆపార్టీ సానుభూతిపరుల్లోనూ జరుగుతుండటం గమనార్హం.
- ఎమ్మెల్యేలు, ఎంపీలు, రాష్ట్ర నాయకత్వం మధ్య సమన్వయం లోపం
- ఆ క్రమంలో కొత్త, పాత నేతల పంచాయితీలతో నేతలతో పాటు క్యాడర్‌లో కూడా గందరగోళం

హైదరాబాద్

రాష్ట్ర బీజేపీ మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తోందా? అంటే ఔననే సమాధానం వస్తుంది.. తెలంగాణలో ప్రత్యామ్నాయం తామే, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది మేమే, తెలంగాణ ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారని బీజేపీ నేతలు ప్రకటనలు ఇస్తున్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా అధికారం చేపట్టేది మేమే అంటూ బీజేపీ నేతలిస్తున్న స్టేట్ మెంట్లు గ్లోబల్ ప్రచారంలా ఉన్నాయన్న చర్చ పొలిటికల్ సర్కిల్లోనే కాదు, ఆపార్టీ సానుభూతిపరుల్లోనూ జరుగుతుండటం గమనార్హం. - మిగతా3లో



### తెలంగాణ మావోయిస్టులకు

## భారీ ఎదురుదెబ్బ

- ఎదురుకాల్పుల్లో ఏడుగురు మావోలు మృతి
- చల్పాక అటవీ ప్రాంతంలో గ్రేహౌండ్స్ బలగాలు, మావోయిస్టుల మధ్య భీకర కాల్పులు
- ఎదురు కాల్పుల్లో ఇల్లందు-నర్సంపేట ఏరియా కార్యదర్శి భద్రు సహా కీలక నేతలు మృతి

ములుగు

తెలంగాణలో మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఏటూరు నాగారం మండలం ఏజెన్సీ అడవుల్లో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఎదురుకాల్పుల్లో ఏడుగురు మావోలు మృతిచెందారు. చల్పాక అటవీ ప్రాంతంలో గ్రేహౌండ్స్ - మిగతా3లో

# జనవరి 11నే అయోధ్య వార్షికోత్సవం



**లక్నో :** భారత దేశం లోనే కాదు ప్రపంచంలో ఉన్న హిందువుల స్వప్నం అయోధ్యలో రామాలయ నిర్మాణం. 500 ఏళ్లుగా రామాలయ నిర్మాణం కోసం జరిగిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. ఎట్టకేలకు అయోధ్యలో రామ మందిర నిర్మాణంపై సుప్రీం కోర్టు తీర్పు వెల్లడించడంతో రెండేళ్ల క్రితం ఆలయ నిర్మాణం ప్రారంభించారు. 2022 డిసెంబర్ నాటికి మొదటి దశ నిర్మాణం పూర్తయింది. దీంతో 2023, జనవరి 22న ఆలయలో బాలరాముడి విగ్రహం ప్రతిష్టాపనోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. దేశంలోని ప్రముఖులతోపాటు విదేశాల నుంచి కూడా ప్రముఖులు తరలివచ్చారు. బాల రాముడిని దర్శించుకుని తరించారు. పూర్తిగా విరాళాలతో ఈ ఆలయం నిర్మించారు. ప్రధాని నరేంద్రమోదీ బాలరాముని ప్రాణప్రతిష్ట నిర్వహించారు. అప్పటి నుంచి నిత్యం వేల మంది భక్తులు అయోధ్య వెళ్లి రామయ్యను దర్శించుకుంటున్నారు. ఆలయం ప్రారంభించి మరో రెండు నెలల్లో ఏడాదది పూర్తవుతుంది. ఈ నేపథ్యంలో వార్షికోత్సవం నిర్వహణ కోసం శ్రీరామజన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ అధ్యక్షతన ఇటీవల సమావేశం నిర్వహించారు. రామాలయ వార్షికోత్సవ వేడుకల నిర్వహణపై నిర్ణయం తీసుకున్నారు. వార్షికోత్సవ వేడుకలను జనవరి 22న కాకుండా జనవరి 11నే నిర్వహించాలని నిర్ణయించారు. పది రోజుల ముందే వేడుకల నిర్వహణ వెనుక కారణం ఉందని ట్రస్ట్ సభ్యులు తెలిపారు. ఈ సమావేశంలో ఏ రోజు ఏ ఉత్సవం నిర్వహించాలో నిర్ణయం తీసుకున్నారు. రామాలయ వార్షికోత్సవాన్ని హిందూ క్యాలెండర్ ప్రకారం నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించారు. పుష్య శుక్ల ద్వాదశి అంటే కూర్మ ద్వాదశి రోజు ఉత్సవం జరుపుకోవాలని పండితులు తెలిపారు. అంటే ఇంగ్లిష్ క్యాలెండర్ 2025, జనవరి 11న ఈ తిథి వస్తుంది. దీని ప్రకారమే అయోధ్యలో నూతన రామాలయ, బాలరాముని ప్రాణ ప్రతిష్ట వార్షికోత్సవం నిర్వహించాలని తీర్మానించారు. శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ వేడుకలకు ఏర్పాట్లు చేయాలని కూడా సమావేశంలో నిర్ణయించారు.

# అలక వీడని షిండే

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడి దాదాపు వారం రోజులు గడిచినా మహాయుతి అధికార రహస్యం ఇంకా వీడలేదు. రోజులు గడుస్తున్న కొద్దీ కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు సంబంధించిన సమస్య కూడా పెరుగుతోంది. మహారాష్ట్ర సీఎం ఎవరనేది ఇప్పట్లో ఖరారు కానప్పటికీ.. భారతీయ జనతా పార్టీ నుంచి ముఖ్యమంత్రి కావడం దాదాపు ఖాయంగా కనిపిస్తోంది. తాత్కాలిక ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే ప్రస్తుతం తన స్వగ్రామమైన సతారాలో ఉన్నారు. ఈ సాయంత్రానికి ఆయన ముంబై చేరుకునే అవకాశం ఉంది. ఈ సాయంత్రంలోగా షిండే ముంబైకి రాకపోతే, అది మళ్లీ అతని అసంతృప్తికి ముడిపడి ఉంటుందంటున్నారు విశ్లేషకులు. మహారాష్ట్రలో ఎవరు బాధ్యతలు చేపట్టనున్నారనేది ఒకటి రెండు రోజుల్లో తేలనుంది. ఈ విషయాన్ని షిండే గ్రూప్ లీడర్ సంజయ్ శిర్సత్ వెల్లడించారు. షిండే ఆరోగ్యం కాస్త విషమించిందని, అందుకే స్వగ్రామంలో ఉండిపోయారని శిర్సత్ తెలిపారు. ఈరోజు కొంచెం మెరుగ్గా ఉంది. ఆయన సతారా నుంచి ముంబై వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ సాయంత్రం లేదా రేపు మహాయుతి సభ



జరిగే అవకాశం ఉంది. ఈ భేటీలో మంత్రి పదవిపై ఏకాభిప్రాయం కుదరనుంది. షిండే వర్గానికి హోంమంత్రి, ఆర్థిక మంత్రికి సంబంధించిన విషయానికి పరిష్కారం దొరుకుతుందని సంజయ్ శిర్సత్ అభిప్రాయపడ్డారు.
మంత్రివర్గం విషయంలో మహాయుతిలో ఎలాంటి చీలిక లేదంటున్నారు మూడు పార్టీల నేతలు. ఢిల్లీలో సీఎం పదవిపై నిర్ణయం తీసుకోనున్నారు. మరోవైపు దేవేంద్ర ఫడ్నవీస్ ఏకనాథ్ షిండేకు ఫోన్ చేసి ఆయన ఆరోగ్యంపై ఆరా తీశారు. తాత్కాలిక సీఎం షిండే గత 2 రోజులుగా తన స్వగ్రామమైన సతారాలో ఉన్నారు. ఈరోజు మధ్యాహ్నం ఆయన ప్రత్యేక హెలికాప్టర్‌లో థానే చేరుకుంటారు. ఇదిలావుంటే, ఏక్‌నాథ్ షిండే శుక్రవారం అకస్మాత్తుగా స్వగ్రామానికి చేరుకున్నారు. షిండే సతారా వెళ్లడం వల్ల మహారాష్ట్రలో ఎన్డీయే ప్రతిపాదిత సమావేశం రద్దయింది. షిండే మంత్రిగా ఆర్థిక, హోం శాఖలను కోరుతున్నారు. గత ప్రభుత్వంలో హోం, ఆర్థిక శాఖలు రెండూ ఉప ముఖ్యమంత్రి వద్ద ఉండేవి. ప్రస్తుతం బీజేపీ నుంచి ఈ ప్రతిపాదనను తిరస్కరించింది. బీజేపీ ఆయనకు డిప్యూటీ సీఎంతో పాటు పీడబ్ల్యూడీ ఆఫర్ చేసింది. మహారాష్ట్ర సీఎం ఎవరనేది ఇప్పట్లో ఖరారు కానప్పటికీ.. బీజేపీ నుంచి సీఎం అవుతారన్నదీ దాదాపు ఖాయంగా కనిపిస్తోంది. సీఎం అభ్యర్థి ఖరారు కానప్పటికీ ప్రమాణస్వీకార తేదీ, స్థలం ఖరారయ్యాయి. పార్టీ వర్గాల సమాచారం ప్రకారం, మహారాష్ట్ర ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం డిసెంబర్ 5 మధ్యాహ్నం 1 గంటలకు జరుగుతుంది. ఈ వేడుకను ముంబైలోని ఆజాద్ మైదాన్‌లో నిర్వహిస్తారని సమాచారం.

# తీరం దాటిన ఫెంగల్ తుఫాన్

## 16 గంటల తర్వాత తెరచుకున్న చెన్నై ఎయిర్‌పోర్ట్

**చెన్నై:** బంగాళాఖాతంలో ఏర్పడిన ఫెంగల్ తుఫాన్ తీరం దాటింది. ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి మధ్య మహాబలిపురం-కారైకాల్ వద్ద తీరం దాటినట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. ఇది పశ్చిమ-నైరుతి దిశగా కదులుతూ క్రమంగా బలహీన పడుతుందని, దీంతో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. తమిళనాడు, పుదుచ్చేరిపై తుఫాను విరుచుకుపడింది. భారీ వర్షాలు, వరదలతో ఇరు రాష్ట్రాలు అతలాకుతలమయ్యాయి. తమిళనాడులో కుండపోతగా వర్షాలు కురుస్తుండటంతో చెన్నై సహా పలు జిల్లాల్లో రాకపోకలు స్తంభించాయి.
గత 34 గంటల్లో చాలా ప్రాంతాల్లో 20 సెంటీ మీటర్ల నుంచి 27 సెంటీ మీటర్ల మధ్య వర్షపాతం నమోదైంది. చెన్నై నగరవ్యాప్తంగా 134 ప్రాంతాలు నీట మునిగినట్లు అధికారుల అంచనా వేశారు. గాలుల తీవ్రత ఎక్కువగా ఉండటం, కుండపోత వర్షాలతో సహాయక చర్యల్లో తీవ్ర జాప్యం జరుగుతోందన్నారు. బలమైన గాలులు వల్ల చాలా ప్రాంతాల్లో చెట్లు నేలకూలాయని, వాటిని తొలగిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. కరెంటు షాక్‌తో ముగ్గురు మరణించారు. ఇక 14 గంటల తర్వాత చైన్నై విమానాశ్రయం తెరుచుకున్నది. ఎయిర్‌పోర్టులోకి నీరు చేరడంతో శనివారం మధ్యాహ్నం విమానాశ్రయాన్ని అధికారులు మూసివేశారు. పలు విమానాలను రద్దుచేశారు. అయితే ఆదివారం తెల్లవారుజామున 4 గంటలకు ఎయిర్‌పోర్టులో తిరిగి కార్యకలాపాలు ప్రారంభమయ్యాయి. అయితే విమాన సర్వీసులు మాత్రం ఇంకా అందుబాటులోకి రాలేదు.




**ఏపీలో భారీ వర్షాలు..**
ఫెంగల్ తుఫాన్ ప్రభావంతో దక్షిణ కోస్తా, రాయలసీమలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి. తిరుపతి జిల్లాలో తడ దగ్గర జాతీయ రహదారిపై పెద్దఎత్తున వాన నీరు నిలిచింది. జిల్లాలోని సూళ్లూరుపేట తడ, దొరవారి సత్రం, నాయుడుపేట, పెళ్లకూరు మండలాల్లో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలు కురుస్తున్నాయి. సూళ్లూరుపేట, ఏర్పేడు, నారాయణవనం, కేవీబీపురం మండలాల పరిధిలో రోడ్లన్నీ జలమయమయ్యాయి. తుఫాన్ ప్రభావంతో.. గూడూరు, కోట, వాకాడు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. నెల్లూరు జిల్లాలో కుండపోతగా వర్షం కురుస్తున్నది. దీంతో వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి.

# కారును ఢీకొట్టిన ట్రక్కు.. ప్రమాదంలో ఐదుగురు దుర్మరణం

ఛత్తీస్‌గఢ్‌లో ఆదివారం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకున్నది. రాయ్‌పూర్ నుంచి అంబికాపూర్ వెళ్తున్న కారును ట్రక్కు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారు నుజ్జునుజ్జయ్యింది. ఈ ఘటనలో నలుగురు సంఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోయారు. మరొకరు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. సుర్గుజా జిల్లా అంబికాపూర్ %-% బిలాస్‌పూర్ జాతీయ రహదారి 130పై ఉదయపూర్ సమీపంలో ప్రమాదం చోటు చేసుకున్నది. ప్రమాతం తర్వాత ట్రక్కు డ్రైవర్ తప్పించుకునేందుకు కార్‌ని రివర్స్ చేయగా.. కారు మరింత దెబ్బతింది. మృతులను చంగురభతా రాయ్‌పూర్ వాసులుగా గుర్తించారు. జగదల్‌పూర్‌కు కారులో బయలుదేరగా.. ఉదయపూర్ అదానీ గెస్ట్ హౌస్ సమీపంలో ప్రమాదం జరిగింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని.. మృతదేహాలను కట్టర్ల సహాయంతో తొలగించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## భారత జనాభా వృద్ధిరేటుపై ఆందోళన



భారత దేశ జనాభా వృద్ధి రేటు తగ్గుతుండడంపై రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భగవత్ ఆందోళన వ్యక్తం చేశారు. మహారాష్ట్ర నాగ్‌పూర్‌లో ఆదివారం జరిగిన ఆర్ఎస్ఎస్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సంతానోత్పత్తి రేటు 2.1 శాతానికి మించి ఉండాలని ఆధునిక జనాభా శాస్త్రం చెబుతోందన్నారు. జనాభా తగ్గుదల ఆందోళన కలిగించే అంశమని.. సమాజంలో సంతానోత్పత్తి రేటు 2.1 శాతం కంటే తక్కువగా ఉంటే.. ఆ సమాజం ఎలాంటి సంక్షోభం అవసరం లేకుండానే భూమిపై మనుగడ అంతరించిపోయే అంచునకు చేరుకుంటుందని ఆధునిక జనాభా శాస్త్రం చెబుతోందన్నారు. జనాభా తగ్గడం వల్ల అనేక భాషలు, సమాజాలు ఇప్పటికే ఉనికి కోల్పోయాయన్నారు. 1998, 2002లో భారత జనాభా విధానం రూపొందిందని, 2.1 శాతానికి కంటే సంతోనోత్పత్తి పడిపోకుండా చూడాల్సిన అవసరాన్ని గుర్తించిందని ఆర్ఎస్ఎస్ చీఫ్ పేర్కొన్నారు. సమాజం మనుగడకు ఇద్దరు, ముగ్గురి అవసరం ఉందన్న ఆయన.. ఆధునిక జనాభా శాస్త్రం చెబుతున్నది కూడా ఇదే చెబుతుందన్నారు. ఈ సంఖ్య చాలా కీలకమని లేకపోతే తీవ్ర పరిణామాలుంటాయన్నారు. జనాభా వృద్ధి రేటు తగ్గుముఖం పట్టడం సమాజానికి ఏమాత్రం మంచిది కాదన్నారు. ఇదిలా ఉండగా.. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చాక దేశంలో సంతానోత్పత్తి రేటు తగ్గుతూ వస్తున్నది. 1950 సంవత్సరంలో ఫెర్టిలిటీ రేటు 6.2శాతం కంటే ఎక్కువ ఉండగా.. ప్రస్తుతం అది 2.1శాతానికి తగ్గింది. ఇలా కొనసాగితే 2050 నాటికి సంతానోత్పత్తి రేటు 1.3కి పడిపోయే అవకాశం ఉందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.


## బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు...



గత కొంతకాలంగా బంగ్లాదేశ్ లో అరాచక పరిస్థితులు నెలకొన్నాయి. ప్రధాని పదవి నుంచి షేక్ హసీనా బలవంతంగా తప్పుకోవాల్సి రావడం, తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడడం, ఇటీవల హిందువులపై దాడులు జరుగుతుండడం తెలిసిందే. బంగ్లాదేశ్ లో హిందువులపై దాడుల ప్రకంపనలు ఏపీలోని విశాఖలోనూ వినిపించాయి. నేడు ఆంధ్రా యూనివర్సిటీలోని ఇంటర్నేషనల్ హాస్టల్ వద్ద జనజాగరణ్ సమితి, హిందూ ధార్మిక సంఘాలు ఆందోళన చేపట్టాయి. బంగ్లాదేశ్ లో హిందువులపై దాడులను నిరసిస్తూ... నినాదాలు చేశారు. ఇక్కడి హాస్టళ్లలోని బంగ్లాదేశీ విద్యార్థులు వారి స్వదేశానికి వెళ్లిపోవాలంటూ డిమాండ్ చేశారు. ఈ క్రమంలో, పోలీసులు రంగప్రవేశం చేసి పరిస్థితిని చక్కదిద్దేందుకు ప్రయత్నించారు. ఆందోళనకారులను అరెస్ట్ చేశారు.

## వినియోగదారులకు షాక్ ఇచ్చిన చమురు కంపెనీలు..

## వరుసగా ఐదోసారి సిలిండర్ ధర పెంపు..



చమురు కంపెనీలు కొనుగోలుదారులకు షాక్ ఇచ్చాయి. వాణిజ్య సిలిండర్ ధరను పెంచుతూ నిర్ణయం తీసుకున్నాయి. 19 కిలోల కమర్షియల్ ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్ ధర రూ.16.50 పెరిగింది. పెరిగిన ధరలు ఆదివారం నుంచి అమలులోకి వచ్చాయి. పెంపు తర్వాత దేశ రాజధాని ఢిల్లీలో వాణిజ్య సిలిండర్ ధర రూ.1818.50కి పెరిగింది. ధరలు పెరుగడం వరుసగా ఇది ఐదోసారి. అలాగే, ఐదు కిలోల ఎఫ్‌టీఎల్ సిలిండర్ ధరపై రూ.4 వరకు పెంచింది. ఇక గృహ వినియోగ 14.2 కిలోల సిలిండర్ ధరలను మాత్రం పెంచలేదు. గత నెలల ప్రారంభంలో కమర్షియల్ ఎల్‌పీజీ గ్యాస్ లిండర్ ధరను రూ.62 పెంచగా.. అక్టోబర్ 1న రూ.48.5 పెరిగి రూ.1,740కి చేరింది. ఆగస్ట్ 1న సిలిండర్‌పై రూ.6.5 పెరిగింది. సెప్టెంబర్ 1న రూ.39 పెరిగింది. ఇప్పటికే పెరిగిన ధరలతో అందరూ ఇబ్బందులుకు గురవుతున్నారు. పెళ్లిళ్ల సీజన్‌లో సిలిండర్ల ధరల పెంపుదలతో ఎల్‌పీజీపై ఆధారపడే వాణిజ్య సంస్థలు, చిరువ్యాపారులపై భారీగా ప్రభావం పడే అవకాశం ఉన్నది. కమర్షియల్ ఎల్‌పీజీ ధరలు పెరిగినప్పటికీ డొమెస్టిక్ ఎల్‌పీజీ సిలిండర్ ధరలో మార్పులు చేయకపోవడం స్వల్పంగా ఊరటనిచ్చినట్లయ్యింది. అంతర్జాతీయ చమురు ధరల ట్రెండ్‌కు అనుగుణంగా ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ (ఏటీఎఫ్) ధరను ఆదివారం 1.45 శాతం పెంచారు. దేశ రాజధానిలో ఏవియేషన్ టర్బైన్ ఇంధనం (%ూుఖీ%) ధర కిలోలీటర్‌కు రూ.1,318.12 పెరిగి రూ.91,856.84కి చేరింది. తాజాగా పెరిగిన ధరలతో కోల్?కతాలో రూ.1927, ముంబయిలో రూ.1771, చెన్నైలో రూ.1980, హైదరాబాద్‌లో రూ.2066 పలుకుతున్నది. ఇక డొమెస్టిక్ సిలిండర్ ధర ఢిల్లీలో రూ.803 ఉండగా.. ఉజ్వల పథకం లబ్ధిదారులకు రూ.603కే అందుబాటులో ఉంది. ముంబయిలో రూ.802.50, చెన్నైలో రూ.818.50, హైదరాబాద్‌లో రూ.855 వద్ద కొనసాగుతున్నది.

# లగచర్లలో భూ సేకరణ కోసం మరో నోటిఫికేషన్

-మొదటిపేజీ తరువాయి

విడుదల చేశారు. తాజాగా దూద్యాల మండలంలో మరో 497 ఎకరాల భూసేకరణకు ఆదివారం ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. లగచర్ల, పోలేపల్లిలో ఫార్మా విలేజ్ భూ సేకరణ కోసం గత ఆగస్టులో ఇచ్చిన నోటిఫికేషన్‌ను ప్రభుత్వం వాపస్ తీసుకుంది. ఆ స్థానంలో మల్టి పర్పస్ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు సర్కార్ నిర్ణయం తీసుకుంది. కాగా వికారాబాద్ జిల్లా లగుచర్ల, పోలేపల్లి, హకీంపేట పరిధిలో ఫార్మా విలేజ్ స్థానంలో మల్టిపర్పస్ ఇండస్ట్రియల్ పార్క్‌కు సర్కార్ ప్రణాళికను రూపొందిస్తోంది. ఈ మేరకు మల్టీపర్పస్ ఇండస్ట్రియల్ పార్కు కోసం భూమిని సమీకరించనున్నట్లు నోటిఫికేషన్‌లో తెలియజేసింది. వికారాబాద్ జిల్లా దుద్యాల్ మండలం లగచర్లలో 110.32 ఎకరాల భూ సేకరణకు నోటిఫికేషన్ విడుదలైంది.

### నిన్న రద్దు.. నేడు నోటిఫికేషన్

జిల్లాలో భూసేకరణకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన కొత్త నోటిఫికేషన్‌లో పలు జాగ్రత్తలు తీసుకుంది. భూములు ఇచ్చేందుకు ఆసక్తిగా ఉన్న రైతుల నుంచి మొదట భూసేకరణ చేస్తామని తెలిపారు. సర్వే నెంబర్, రైతు పేరుతో సహా ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చింది. బలవంతంగా భూములు లాక్కోబోమని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇప్పటికే లగచర్ల భూసేకరణ నోటిఫికేషన్‌ను ప్రభుత్వం రద్దు చేసింది. ఆ స్థానంలో మల్లీపర్పస్ ఇండస్ట్రియల్ పార్కుకు ప్లాన్ చేస్తోంది. ప్రజల అంగీకారంతోనే భూసేకరణ చేస్తామని ప్రభుత్వం చెబుతోంది.

వికారాబాద్ జిల్లా లగుచర్ల, పోలేపల్లి, హకీంపేట పరిధిలో ఫార్మా విలేజ్ స్థానంలో మల్టిపర్పస్ ఇండస్ట్రియల్ పార్క్‌కు సర్కార్ ప్రణాళికను రూపొందిస్తోంది. ఈ మేరకు మల్టిపర్పస్ ఇండస్ట్రియల్ పార్కు కోసం భూమిని సేకరించనున్నట్లు నోటిఫికేషన్‌లో తెలియజేసింది. వికారాబాద్ జిల్లా దుద్యాల్ మండలం లగచర్లలో 110.32 ఎకరాల భూ సేకరణకు నోటిఫికేషన్ విడుదలైంది. అలాగే పోలేపల్లి గ్రామంలో 71.89 ఎకరాల భూ సేకరణకు నోటిఫికేషన్ జారీ చేసింది. భూసేకరణ చట్టం 2013 సెక్షన్ 11 ప్రకారం నోటిఫికేషన్‌ను వికారాబాద్ జిల్లా కలెక్టర్ విడుదల చేశారు. ఆ మేరకు బహిరంగ ప్రకటన విడుదలైంది. భూములు ఇచ్చేందుకు ఆసక్తిగా ఉన్న రైతుల నుంచి మొదట భూసేకరణ చేయనుంది. సర్వే నంబర్, రైతు పేరుతో సహా భూ సేకరణ నోటిఫికేషన్ విడుదల చేసింది. లగచర్ల, పోలేపల్లిలో ఫార్మా విలేజ్ భూసేకరణ కోసం గత ఆగస్టులో ఇచ్చిన ఇచ్చిన నోటిఫికేషన్ ప్రభుత్వం వాపస్ తీసుకున్న విషయం తెలిసిందే. ఆ స్థానంలో మల్టి పర్పస్ ఇండస్ట్రియల్ పార్క్‌కు ప్లాన్‌ను సిద్ధం చేసింది. ప్రజల అంగీకారంతోనే భూ సేకరణ చేస్తామని.. బలవంతంగా భూములు లాక్కోమని తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది.

కాగా.. లగచర్ల, పోలేపల్లిలో ఫార్మా విలేజ్ భూసేకరణ కోసం గత ఆగస్టులో ఇచ్చిన నోటిఫికేషన్‌ను ప్రభుత్వం ఉపసంహరించుకుంది. ఈ మేరకు శుక్రవారం వికారాబాద్ కలెక్టర్ ప్రకటనను విడుదల చేశారు. ప్రజాభిప్రాయ సేకరణ కోసం వచ్చిన జిల్లా కలెక్టర్‌పై గ్రామస్థులు దాడి చేయడం ఎంతటి చర్చకు దారి తీసిందో అందరికీ తెలిసిందే. ఈ దాడికి సంబంధించి మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి సహా 28 మంది నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అయితే పోలీసుల చర్యలపై గ్రామస్థులు ఢిల్లీకి వెళ్లి మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో కమిషన్ బృందాలు రాష్ట్రానికి వచ్చి విచారణ జరిపింది. ఈ క్రమంలో ఫార్మా విలేజ్ నిర్ణయంపై సర్కార్ వెనక్కి తగ్గినట్లు తెలుస్తోంది. దాని స్థానంలో మల్టీపర్పస్ ఇండస్ట్రియల్ పార్క్‌ను ఏర్పాటు చేయాలని సర్కార్ నిర్ణయించింది. ఈ మేరకు ప్రభుత్వం కొత్త నోటిఫికేషన్‌ను రిలీజ్ చేసింది.

# యాత్రల పేరిట భారీ మోసం..
# ఆఫర్స్ పేరుతో కోట్లలో ...



**హైదరాబాద్:** హైదరాబాద్‌లో మరో భారీ మోసం వెలుగులోకి వచ్చింది. పర్యాటక క్షేత్రాలకు పంపిస్తామని ఓ సంస్థ బాధితులను మోసం చేసింది. ఈ సంఘటన హైదరాబాద్‌లోని ఉప్పల్‌లో బయటపడింది. బాధితులను మోసం చేసి భారీగా వసూళ్లకు ఓ కేటుగాడు పాల్పడ్డాడు. బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ మోసం బయటకు వచ్చింది. పోలీసుల విచారణలో విస్తుపోయే విషయాలు బయటకు వచ్చాయి. వివరాల్లోకి వెళ్తే.. ఉప్పల్‌లో ఉండే శ్రీ గాయత్రి టూర్స్ అండ్ ట్రావెల్స్ సంస్థ విహార యాత్రల పేరుతో సుమారు 15 కోట్ల మేర భారీ మోసానికి పాల్పడింది. ప్రముఖ పుణ్యక్షేత్రాల పేరుతో శ్రీ గాయత్రి టూర్స్ ట్రావెల్స్ భారీగా ఆఫర్లను ప్రకటించింది. పలు ఆఫర్ల పేరుతో కోట్లల్లో వసూళ్లకు పాల్పడింది. ఉప్పల్ కళ్యాణపురిలో భరత్ కుమార్ అనే వ్యక్తి శ్రీ గాయత్రి టూర్స్ ట్రావెల్స్ నిర్వహిస్తున్నారు. మానససరోవరం, ఇతర టూర్స్ పేరిట సోషల్ మీడియాలో భారీగా పబ్లిసిటీ చేసుకుంటూ గత ఐదేళ్ల నుంచి దాదాపు రూ. 15 కోట్లను శ్రీ గాయత్రీ ట్రావెల్స్ నిర్వాహకుడు భరత్ కుమార్ వసూళ్లు చేశాడు. తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక తమిళనాడుకు చెందిన యాత్రికుల వద్ద భారీగా వసూళ్లకు పాల్పడ్డాడు. ఇప్పుడు.. అప్పుడు అంటూ గత మూడేళ్ల నుంచి కరోనా పేరు చెప్పి మాయగాడు తప్పించుకు తిరుగుతున్నాడు. బాధితుల నుంచి తీసుకున్న డబ్బులు ఇవ్వకపోవడం, మాయమాటలు చెబుతూ రేపు మాపంటూ టూర్‌లకు వెళ్తారని నిర్వాహకుడు మోసం చేశాడు. ఒక్కొక్కరి నుంచి రూ. 2 నుంచి రూ. 3 లక్షల వరకు వసూళ్లు చేశాడు. ఈ కేటుగాడి చేతిలో సుమారు 500 మందికి పైగా బాధితులు మోసపోయారు. మోసపోయామని గ్రహించిన బాధితులు ఉప్పల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. నిర్వాహకుడు భరత్ కుమార్ శర్మను ఉప్పల్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. అయిన భరత్ కుమార్ బెయిల్‌పై బయటకు వచ్చి మళ్లీ యాత్రల పేరిట వసూలు చేస్తున్నాడని బాధితులు ఆరోపణలు చేస్తున్నారు. భరత్ కుమార్‌ను వెంటనే అరెస్ట్ చేసి తమకు న్యాయం చేయాలని ఉప్పల్ పోలీస్ స్టేషన్ ముందు బాధితుల ఆందోళన చేపట్టారు.

# బీజేపీ నేతలకు వార్నింగ్!

-మొదటిపేజీ తరువాయి

అందుకు గత అసెంబ్లీ ఎన్నికల ఫలితాలే నిదర్శనమన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.మిషన్ 90 లక్ష్యంగా, బీసీ ముఖ్యమంత్రి నినాదంతో అసెంబ్లీ ఎన్నికల బరిలో దిగిన బీజేపీ తెలంగాణలో 8 స్థానాలకు పరిమితం అయ్యింది. ఇక దేశ వ్యాప్తంగా పార్లమెంట్ ఎన్నికల్లో చార్ సౌలక్ష్యంతో, మోడీ ఫిర్ ఎక్ బర్ నినాదంతో హడావుడి చేసిన బీజేపీ కేవలం 240 కే పరిమితం కావాల్సి వచ్చింది. తెలంగాణలోనూ డబుల్ డిజిట్ పార్లమెంట్ స్థానాలు సాధిస్తామని చెప్పుకున్న కాషాయ నేతలు 8 స్థానాలే దక్కించుకోగలిగారు. అలా అనుకున్న లక్ష్యాలను అందుకోవడంలో పూర్తిగా విఫలం అయినప్పటికి ఆ పార్టీ నేతలు నేటికి అదే స్లోగన్స్, అవే గ్లోబల్ ప్రచారం, అదే మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తుండటం చర్చనీయంశంగా మారుతోంది.ఎన్నికల వైఫల్యాలు అటుంచుతే, గత ఎన్నికలే రాష్ట్ర బీజేపీలో కొత్త కుంపట్లను రగిలించాయి. కొత్త, పాత నేతల పంచాయితీ పీక్ స్టేజ్ కి చేరి, కీలక నేతలు పార్టీకి దూరమవడానికి కారణమయ్యిందనే టాక్ వుంది. రాష్ట్రంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ప్రత్యామ్నాయం తామే అని హడావుడి చేసిన కాషాయపార్టీ ఎప్పటికప్పుడు బొక్క బోర్లా పడుతూనే ఉంది. ఇప్పటికే కొత్త, పాత నేతల పంచాయితి రాష్ట్ర బీజేపీలో సైలెంట్ గా ముదురుతుంది. ఇక గత ఎన్నికల్లో ఊహించని వారంతా విజయం సాధించారుగెలుస్తారని ఎక్స్పెక్ట్ చేసినవారంతా ఓటమి పాలయ్యారు. ఏలేటి మహేశ్వర్ రెడ్డి, రాజాసింగ్ మినాహిస్తే అంతా కొత్త ముఖాలే ఎమ్మెల్యేలుగా ఉన్నారు. రాజాసింగ్ మినాహాయిస్తే ఏలేటితో సహా మిగితా ఏడుగురు పార్టీకి సంబంధం లేని కొత్త వారే. ఇక పార్లమెంట్ సభ్యుల పరిస్థితి కూడా అలాగే కనిపిస్తుంది.గెలిచిన ఎనిమంది ఎంపీల్లో ఇద్దరు కేంద్ర మంత్రులుగా ఉన్న కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లను మినహాయిస్తే అందరూ పార్టీకి కొత్తవారే. అలా గెలిచిన వారిని కూడా రాష్ట్ర నాయకత్వం నిలబట్టుకుంటుందా? లేదా ? అనే అంశం చర్చల్లో నలుగుతుంది. కొత్తగా పార్టీలోకి వచ్చిన వారితో రాష్ట్ర నాయకత్వం వ్యవహరిస్తున్న తీరే ఆ అనుమానాలకు తావిస్తుందంటున్నారు.కొత్త నేతలెవరైనా పార్టీలోకి వస్తే అంత తొందరగా జీర్ణించుకోలేని మనస్తత్వం పాతనేతల్లో బలంగా కనిపిస్తుంది. పాత నేతల వైఖరి కారణంగానే బీజేపీలో చేరిన కీలక నేతలంతా పార్టీకి దూరమయ్యారన్న అభిప్రాయం ఉంది. ఇక గెలిచిన ఎమ్మెల్లేలను, ఎంపీలను సరిగ్గా చూసుకుంటారాంటే అదీ లేదు. వారిని డీల్ చేసే విషయంలో రాష్ట్ర నాయకత్వం అనుసరిస్తున్న తీరు విమర్శలపాలవుతుంది. కనీసం ఇప్పటి వరకు ఫ్లోర్ లీడర్ కు పార్టీ ఆఫీసులో ఛాంబర్ కేటాయించ లేదు. ఎమ్మెల్యేలు, ఎంపీలు, రాష్ట్ర నాయకత్వం మధ్య సమన్వయం పూర్తిగా కొరవడింది. ఆ క్రమంలో కొత్త, పాత నేతల పంచాయితీలతో నేతలతో పాటు క్యాడర్‌లో కూడా గందరగోళం నెలకొంటుంది. అసెంబ్లీలో ఫ్లోర్ లీడర్‌గా పార్టీలోకి కొత్తగా వచ్చిన ఏలేటిని ఎలా నియమిస్తారని పార్టీలోని పాత నేతలు ఇప్పటికీ సన్నాయి నొక్కులు నొక్కుతూనే ఉన్నారు. ఏలేటి కూడా అందర్నీ సమన్వయం చేసుకోవడంలో విఫలమవుతుండటంతో.. ఎనిమిది మంది ఎమ్మెల్లేలు ఎనిమిది దిక్కులన్నట్టు వ్యవహారం నడుస్తోంది.అటు కొత్త పాత నేతల పంచాయితీ, ఇటు ఎంపీలు, ఎమ్మెల్లేలు వర్సెస్ రాష్ట్ర నాయకత్వం మధ్య గ్యాప్. మరోవైపు ఎమ్మెల్లేలు వర్సెస్ ఎమ్మెల్లేలు, ఇంకోవైపు అధ్యక్ష కుర్చీ పీకులాట వంటి తగాదాలు రాష్ట్ర బీజేపీని అధోగతి పాలు చేస్తున్నాయని పార్టీ వర్గాలు వాపోతున్నాయి. రాష్ట్రంలో ప్రస్తుతమున్న పరిస్థితుల్లో ఇతర పార్టీల కీలక నేతలంతా కాంగ్రెస్ వైపు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో బీజేపీ నుంచి సైతం కీలక నేతలు పార్టీ వీడుతున్నారనే సంకేతాలు ఏమైనా ఉన్నాయా..? ఆ సంకేతాలు అధిష్టానానికి అందాయా? అందుకే బీజేపీ ఎమ్మెల్యేలలు, ఎంపీలకు బ్రెయిన్ వాష్ చేసేందుకే మోడీతో అపాయింట్మెంట్ ఫిక్స్ చేశారా..? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

# వణికిపోతున్నారు.... పడిపోయిన టెంపరేచర్



**హైదరాబాద్ :** తెలంగాణలో చలి తీవ్రత పెరిగింది. రోజురోజుకూ చలి గాలులు ఎక్కువగా వీస్తున్నాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకూ చలిగాలుల తీవ్రత ఎక్కువగా ఉండటంతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావడానికి కూడా భయపడిపోతున్నారు. తెలంగాణ వ్యాప్తంగా కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా తెలంగాణలో చలి తీవ్రత చంపేస్తుంది. చేతులు కూడా గడ్డకట్టుకుని పోయే విధంగా చలి తీవ్రత ఉండటంతో ప్రజలు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారు. మరి కొద్ది రోజుల పాటు చలి తీవ్రత కొనసాగుతుందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం ప్రభావం వల్ల చలిగాలుల తీవ్రత ఎక్కువయిందని అంటున్నారు.. హైదరాబాద్ నగరంలోనూ చలి తీవ్రత ఎక్కువగా ఉంది. పటాన్ చెర్వులో 12.2 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. ఉదయాన్నే విధులకు వెళ్లాల్సిన ఉద్యోగులతో పాటు వ్యాపారులు కూడా ఆలస్యంగా బయలుదేరుతున్నారు. సూర్యుడు కూడా ఉదయం పన్నెండు గంటలకు గాని బయటకు కనిపించడం లేదు. మార్నింగ్ వాకర్స్ కూడా చలి ఇబ్బంది పెడుతుండటంతో బయటకు రావడం లేదు. అదే సమయంలో ద్విచక్ర వాహనాలపై వెళ్లే వారు చలిగాలుల తీవ్రతకు మరింత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అయితే చలిగాలుల తీవ్రత పెరిగినందున ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు. హైదరాబాద్‌లో చలితీవ్రత పెరిగింది. ఆదిలాబాద్ 9.7 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదయింది చలిగాలుల తీవ్రత ఎక్కువ కావడంతో ప్రజలు అనేక రకాల వ్యాధుల బారిన పడుతున్నారు. ప్రధానంగా జలుబు, దగ్గు, జ్వరంతో పాటు వైరల్ ఫీవర్లు కూడా నమోదవుతున్నాయి. అనేక ఆసుపత్రుల్లో ఇప్పటికే అనేక మందిచికిత్స పొందుతున్నారు. గుండె

## తెలంగాణ మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ..

-మొదటిపేజీ తరువాయి

బలగాలు, మావోయిస్టుల మధ్య భీకర కాల్పులు జరిగాయి. ఎదురు కాల్పుల్లో ఇల్లందు-నర్సంపేట ఏరియా కార్యదర్శి భద్రు సహా కీలక నేతలు మృతిచెందారు. ఘటనా స్థలంలో భారీగా ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. రెండు ఏకే-47 రైఫిల్స్‌తోపాటు మరికొన్ని పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు.

### మృతులు వీరే..

ఎదురు కాల్పుల్లో మృతిచెందిన ఏడుగులు మావోయిస్టుల మృతదేహాలను పోలీసులు ట్రాక్టర్లలో ఏటూరు నాగారం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వారి మృతదేహాలకు మరికాసేపట్లో పోస్టుమార్టం నిర్వహించనున్నారు. మృతిచెందిన మావోయిస్టుల వివరాలను పోలీసులు వెల్లడించారు. టీఎస్‌సీఎం ఇల్లందు-నర్సంపేట సెక్రటరీ కుర్సం మంగు భద్రు అలియాస్ పాపన్న, ఏటూరునాగారం- మహదేవ్‌పూర్ డీవీసీఎం కార్యదర్శి ఈగోలపు మల్లయ్య అలియాస్ మధు, ఏసీఎం ముస్సాకి దేవల్ అలియాస్ కరుణాకర్, ఏసీఎం ముస్సాకి జమున, పార్టీ సభ్యులు జైసింగ్, కిషోర్, కామేశ్‌లు పోలీసులు వెల్లడించారు. అయితే ఇది బూటకపు ఎన్‌కౌంటర్ అంటూ ప్రజాసంఘాల నేతలు మండిపడుతున్నారు. ములుగు జిల్లా వాజేడులో మావోయిస్టులు నవంబర్ 22న ఇద్దరిని కత్తులతో పొడిచి దారుణంగా హతమార్చారు. పోలీసులకు ఇన్‌ఫార్మర్లుగా పని చేస్తున్నారని, ఎన్నిసార్లు హెచ్చరించినా తీరు మార్చుకోకపోవడంతో హత్య చేసినట్లు లేఖ విడుదల చేశారు. మృతులను ఉయిక రమేశ్, ఉయిక అర్జున్‌గా పోలీసులు గుర్తించారు. కాగా, రమేశ్ పంచాయతీ కార్యదర్శిగా ఉద్యోగం చేస్తున్నారు. వీరిని హతమార్చడంతోనే భద్రతా దళాలు కూంబింగ్ చేపట్టి ఏడుగురు మావోయిస్టులను హతమార్చినట్లు తెలుస్తోంది. కాగా, మావోయిస్టులపై గత కొన్ని నెలలుగా కేంద్ర ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోంది. ఈ మేరకు నవంబర్ 22న చత్తీస్?గఢ్ రాష్ట్రం సుక్మా జిల్లాలో సైతం భారీ ఎన్‌కౌంటర్ నిర్వహించారు. ఆ ఎదురుకాల్పుల్లో 10 మంది మావోలను భద్రతా దళాలు మట్టుబెట్టాయి.

## తెలంగాణను అప్పుల్లో ముంచారు

-మొదటిపేజీ తరువాయి

బీఆర్ఎస్, బీజేపీ రూపంలో వచ్చే మారీచులను రైతులు నమ్మొద్దని అన్నారు. బీపీటీ, హెచ్ఎంటీ, తెలంగాణ సోనా వేయాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. తమ ప్రభుత్వం రైతుల కోసం పని చేస్తుందన్నారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి గుజరాత్ గులామని విమర్శించారు. ఆయనకు తెలంగాణ గురించి మాట్లాడే అర్హత లేదని మండిపడ్డారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన హామీలపై చర్చిద్దాం రావాలని సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. తెలంగాణను అప్పుల్లో ముంచారు... రాష్ట్రంపై రూ. 7లక్షల కోట్లు అప్పు చేశారని ధ్వజమెత్తారు. ప్రతినెలా రూ. 6500 కోట్లు వడ్డీకే కట్టాల్సి వస్తోందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎలాదిగజారిందో ప్రజలు అర్థం చేసుకోవాలని అన్నారు. కేసీఆర్ హయాంలో అప్పుల గురించి గతంలో ఎవరూ బయటపెట్టలేదని చెప్పారు. ప్రజా సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉద్ఘాటించారు. ప్రతిపక్షాల మాటలను నమ్మొదని అన్నారు. ఇచ్చిన గ్యారెంటీలను అధైర్యపడకుండా అమలు చేస్తామని అన్నారు. రైతులను రాజు చేయాలన్న లక్ష్యంతో తమ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు.2023 వానాకాలంలో రైతు బంధును కేసీఆర్ ప్రభుత్వం ఎందుకు వేయలేదని ప్రశ్నించారు. రైతులు సన్న వడ్లు పండించాలని విజ్ఞప్తి చేశారు. రేషన్ కార్డులపై సన్న బియ్యం ఇచ్చి తీరుతామని స్పష్టం చేశారు.తాము అధికారంలోకి రాగానే రూ. రూ. 7625 కోట్లు రైతుబంధు నిధులు ఇచ్చామని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు.

### రైతు భరోసాను కొనసాగిస్తాం..

"రైతును రాజును చేయాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నాం. కేసీఆర్ ప్రభుత్వం ఈ విషయాలను ఎప్పుడూ బయటపెట్టలేదు. అధికారంలోకి రాగానే అన్ని అంశాలపై శ్వేతపత్రాలు విడుదల చేశాం. రైతుల కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టాం. రైతులకు తొలి ప్రాధాన్యం ఇస్తుంది కాంగ్రెస్ ఒక్కటే. నెహ్రూ నుంచి వైఎస్సార్ దాకా రైతులే మా ఎజెండా. కేసీఆర్ బకాయి పెట్టిన రైతుబంధును మేం చెల్లించాం. అధికారంలోకి రాగానే రూ.7,625కోట్ల రైతుబంధు నిధులు చెల్లించాం. ఆగస్టు 15నాటికి 22.22లక్షల మంది రైతులకు రుణమాఫీ చేశాం. ఆగస్టు 15నాటికి రైతుల ఖాతాల్లో రూ.18వేల కోట్లు జమచేశాం. నిన్న 3.14లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ2,747కోట్లు వేశాం. ఇప్పటివరకు 25.35 లక్షలమంది రైతుల ఖాతాల్లో.. రూ.21వేల కోట్లు జమ చేశాం. రుణమాఫీ విషయంలో బీఆర్ఎస్ రైతులను మోసం చేసింది. రైతు భరోసాను కొనసాగిస్తాం. సంక్రాంతి తర్వాత రైతు భరోసా డబ్బులు వేస్తాం. మారీచుల మాయ మాటలు రైతులు నమ్మొద్దు" అని సీఎం రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు.

## ఏడాది గడువు ఇచ్చాం..
## అయినా ఇలా చేస్తే ఎలా..

-మొదటిపేజీ తరువాయి

విజయోత్సవాల కోసం రూ.కోట్లు ఖర్చు చేస్తున్నారని ఆరోపించారు. హామీలు నెరవేర్చకుండా సంబరాలు చేసుకోవడమేంటని ప్రశ్నించారు. కాంగ్రెస్ అలవికానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని అన్నారు. అధికారంలోకి వచ్చి ప్రజలకు వెన్నుపోటు పొడిచిందని ఆక్షేపించారు. హామీలు నెరవేర్చేందుకు కాంగ్రెస్‌కు ఏడాది గడువు ఇచ్చామని అన్నారు. ఏడాది గడిచినా రుణమాఫీ అందరికీ పూర్తి కాలేదని కిషన్‌రెడ్డి తెలిపారు.

### తెలంగాణలో అధికారం బీజేపీదే..

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అహంకారిపూరిత వైఖరినే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫాలో అవుతున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆరోపించారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు డిపాజిట్ రాలేదని చెప్పారు. మోదీ నాయకత్వంలో తెలంగాణలో అధికారం బీజేపీదేనని తెలిపారు. తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం అనేక రకాలుగా సహాయం అందించిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నేరుగా 15వ ఆర్థిక ప్రణాళిక సంఘం నుంచి నిధులు ఇస్తుందని.. ఇందులో రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ తీరుపై ప్రజలు ఆందోళనలో ఉన్నారని తెలిపారు. ఇక కాంగ్రెస్‌కు ప్రజా ఉద్యమాల ద్వారానే బుద్ధి చెప్పాలని కిషన్‌రెడ్డి హెచ్చరించారు.

## విమర్శలను కౌంటర్ చేయడంలో వైఫల్యం
## మంత్రులు ఎందుకు సైలెంట్

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో పదేళ్ల తరువాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. రేవంత్ హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరి 11 నెలలు కావస్తోంది. మరో నెల గడిస్తే ఏడాది పూర్తవుతుంది. ఒక్క ఏడాదిలోనే తాము ఎన్నో అభివృద్ధి పనులు చేశామని కాంగ్రెస్ చెప్పుకుంటోంది. ఎన్నో పథకాలను అమలు చేశామని సీఎం, మంత్రులు చెబుతున్నారు. ఏడాదిలో ఎన్నో గొప్ప పనులు చేసినట్లు ప్రచారం చేస్తున్నారు. ఈ ఏడాదిలో తాము గొప్పగా పనులు చేశామని, కేసీఆర్ గత పదేళ్లలో చేయని పనులను తాము చేశామని రేవంత్ ఇటీవల బహిరంగ సభల్లోనూ చెబుతూ వస్తున్నారు.ఇదిలా ఉంటే.. బీఆర్ఎస్ మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉన్నారు. ఆ పార్టీపై విమర్శలు చేస్తూనే ఉన్నారు. పదేళ్లుగా తాము ఇటుక ఇటుక పేర్చి అభివృద్ధి చేశామని, ఇప్పుడు వాటిని పేకమేడల్లా కూల్చేస్తున్నారంటూ గులాబీ నేతలు వాపోతున్నారు. పదేళ్లలో చూడని విధ్వంసం ఏడాదిలోనే చూస్తున్నామని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అయితే.. ఎవరి వాదనలు ఎలా ఉన్నా ఇప్పుడు ప్రజల్లో మాత్రం ఇదే విషయంపై చర్చ నడుస్తోంది. రెండు వర్గాలు కూడా తమ వాదనలను బలంగా రుద్దే ప్రయత్నమే చేస్తున్నారు. ఈ విషయంలో రేవంత్ కాస్త వెనుకబడిపోయారని కామెంట్స్ వినిపిస్తున్నాయి. చేసింది చెప్పుకోవడంలో కాంగ్రెస్ వర్గాలు అనుకున్నంతగా ముందడుగు వేయలేకపోతున్నారని అంటున్నారు.అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు అధికారం చేపట్టిన వెంటనే రేవంత్ సర్కార్ ఫ్రీ బస్ జర్నీ ప్రారంభించారు. ఈ పథకం వల్ల పెద్ద ఎత్తున మహిళలకు డబ్బులు మిగులుతున్నాయి. లక్షలాది మంది మహిళలు ఉచితంగా ప్రయాణిస్తున్నారు. అయితే.. మహిళలకు ఎంతవరకు మేలు చేశామో కూడా చెప్పుకోలేకపోతున్నారు. ఈ విషయాన్ని పబ్లిసిటీ చేసుకోవడంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలమైంది. ఇక మరో పెద్ద టాస్క్ అయిన రుణమాఫీ కూడా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం నెరవేర్చింది. రైతులకు చాలా మందికి రుణమాఫీ చేసింది. దాదాపు 18వేల కోట్ల వరకు రుణమాఫీ చేసినట్లు ప్రభుత్వం లెక్కలు చెప్తున్నాయి. అయితే.. రుణమాఫీ పైనా

# అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి.

**అగ్నిధార(రామగిరి మండలం) :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం ప్రతి గ్రామానికి అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలి.అని

పరికి పండ్ల నరహరి ఐఏఎస్ గారు అన్నారు. ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం సెంటనరి కాలని లో భారత రాజ్యాంగం ఆమోదం ఆత్మ గౌరవ సభ డిసెంబర్ ఒకటవ తేదీ ఆదివారం నాడు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గౌరవ పరికి పండ్ల నరహరి ఐఏఎస్ గారు పాల్గొని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జ్యోతిరావు పూలే విగ్రహాల కు పూల మాలలు వేసి బాబాసాహెబ్ అంబేద్కర్ జ్యోతిరావు పూలే ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని అన్నారు.ఒక అతను 100 విగ్రహాలను ఇస్తానని చెప్పారని ప్రతి గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలని అన్నారు.జ్యోతిరావు పూలే అంబేద్కర్ ఆశయాలు ఒక లక్ష పుస్తకాలను ప్రచురించి ప్రతి గ్రామంలో పంచాలని అన్నారు.తానే స్వయంగా లక్ష పుస్తకాలు ప్రచురించి ఇస్తానని చెప్పారు.భారత రాజ్యాంగం దళిత బహుజన ఆత్మగౌరవం గురించి వివరించడం జరిగింది. రాజకీయ పార్టీలకతీతంగా ఈ కార్యక్రమంలో అనేక మంది పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన బత్తుల శంకర్ కోఆర్డినేటర్ వరుణ్ కుమార్ బాపన్న,బొంకూరి మధు,నక్క శంకర్, కనుకుంట్ల బానే,కాంగ్రెస్ పార్టీ నుండి గాండ్ల మోహన్,పి.వి గౌడ్,బిజెపి పార్టీ నుండి మండల అధ్యక్షుడు



మల్యారి శ్రీనివాస్ మరియు పద్మశాలి సంఘు సభ్యులు కూడా పరికిపండ్ల నరహరి గారిని ఘనంగా సన్మానించారు.అధ్యక్షులు సారయ్య ఇతర సభ్యులు ఉన్నారు

# ఎమ్మెల్సీ అభ్యర్థి ఆత్మీయ సమ్మేళన

**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి,** ఆదివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నిరుద్యోగ యువత సమస్యల పరిష్కారం కోసం పెద్దల సభలో గళం వినిపించే అవకాశం ఇవ్వాలని ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ కోరారు. గ్రాడ్యుయేట్లతో కలిసి భారీ బైక్ ర్యాలీగా నిర్వహించారు. అనంతరం ఆర్ఆర్ గార్డెన్స్ లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ సంఘాల నాయకులు, ప్రభుత్వ ప్రైవేటు టీచర్లు, గ్రాడ్యుయేట్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అభ్యర్థి మాట్లాడుతూ.. పదహారేళ్ల పాటు ఎందరో విద్యార్థులకు చదువు చెప్పే విద్య బోధన అందించాను అన్నారు. సమాజ హిత కార్యక్రమాలలో పాల్గొన్ననన్నారు. విద్యార్థుల ఉన్నత చదువులకు ప్రోత్సహించానన్నారు విద్యార్థులు ఉన్నతంగా ఉండేందుకు పని చేశానన్నారు. ఉచిత పుస్తకాలను పంపిణీ చేశానన్నారు. ఉద్యోగం చేస్తున్న కాలంలో జీతంలో 30శాతం సమాజం కోసం ఖర్చు పెట్టాను అన్నారు. 19 సంవత్సరాల ప్రభుత్వ సర్వీస్



ఉన్నప్పటికీ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగానికి రాజీనామా చేశానన్నారు. పట్టభద్రులందరూ తన కుటుంబ సభ్యులుగా భావించాలన్నారు.

గ్రాడ్యుయేట్లతోపాటు నిరుద్యోగుల సమస్యలను పెద్దల సభలో వినిపించేందుకు మీకోసం 19 ఏళ్ల సర్వీస్ ను వదులుకున్న అన్నారు . పట్టభద్రులు ఆశీర్వదించి శాసన మండల కి పంపిస్తే అందరికీ అండగా ఉండి మీ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. నాలుగు నెలల సమయం ఉందని 2025మార్చి చివరిలో జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలో తనకు మద్దతు ఇవ్వాలని కోరారు.ఇప్పటినుండి ఎన్నిక జరిగే నాటి వరకు నలుగురు కలిసిన ప్రతి చోట ప్రతి ఒక్కరు మద్దతిచ్చేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా పరిధిలోని పట్ట భద్రులు ప్రభుత్వ టీచర్లు ప్రైవేట్ టీచర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అసమాన వ్యంగ్య చిత్రకారుడు

రాజకీయ కార్టూనులు వేస్తూ, ప్రముఖ వార్తా పత్రికలలో పని చేస్తూ, అదే వృత్తిగా ఎంచుకుని, స్వతంత్రంగా, నిర్భీతిగా పని చేసిన వ్యంగ్య చిత్రకారులు అతి కొద్ది మంది మాత్రమే ఉన్నారు. అందులో అబూ అబ్రహం ముఖ్యులు. ఒక కార్టూనులో ఒక పాత్రను ప్రవేశపెట్టి, ఆ పాత్ర బొమ్మను అదే విధంగా దశాబ్దాల పాటు వేయగల శక్తి ఉన్న అతి కొద్దిమంది కార్టూనిస్టులలో అబూ ఒకరు. 150 సంవత్సరాల చరిత్ర కలిగిన ప్రముఖ అబ్జర్వర్ పత్రికకు అబూనే మొట్ట మొదటి రాజకీయ వ్యంగ్య చిత్రకారుడు కావడం విశేషం. సామాన్యంగా ఇంట గెలిచి రచ్చ గెలవడం కాకుండా, అబూ అబ్రహం బయటి దేశాలలో పేరు ప్రఖ్యా తులు సంపాదించి, భారత్ కు తిరిగి రావటం జరిగింది. పువ్వు పుట్టగానే పరిమళిస్తుందని తన మూడవ ఏట నుండే బొమ్మలు గీయటం మొదలు పెట్టారు. చదువుకునే రోజులలో తమ గురువుల బొమ్మలు కూడా వేసే వారట. అత్తుపురథు మాథ్యూ అబ్రహామ్ (11 జూన్ 1924- 1 డిసెంబర్ 2002), అంతర్జాతీయ గుర్తింపు పొందిన ప్రఖ్యాత భారతీయ వ్యంగ్య చిత్రకారుడు, పాత్రికే యుడు, రచయిత. ఆయన కలం పేరు అబూ. ఆయన హేతువాది, నాస్తికుడు. అబూ తన 40 యేళ్ల సుదీర్ఘ వృత్తి జీవితంలో అనేక జాతీయ, అంతర్జాతీయ వార్తా పత్రికలలో పనిచేశారు. "బాంబే క్రానికల్", "శంకర్స్ వీక్లీ", "బ్లిట్జ్", "ట్రిబ్యూన్", "ది అబ్జర్వర్", "ది గార్డియన్", "ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్" తదితర పత్రికలలో పని చేసి గుర్తింపు పొందారు. అబూ కేరళ రాష్ట్రంలోని మవేలికర గ్రామంలో ఎ.ఎం.మాథ్యూ, కాంతమ్మ దంపతులకు జన్మించారు. తన మూడవ యేటి నుండే బొమ్మలు గీయడం మొదలు పెట్టారు. తిరువనంత పురం యూనివర్సిటీ కాలేజీలో ఫ్రెంచి, గణితం, ఇంగ్లీషు ఐచ్ఛికాంశాలుగా 1945లో డిగ్రీ పూర్తి చేశారు. విద్యార్థి దశలో టెన్నిస్ ఛాంపియన్‌గా ఉండేవారు. చదువు ముగిసిన వెంటనే అబూ బొంబాయి వెళ్లి "బాంబే క్రానికల్" పత్రికలోను, దాని సోదర పత్రిక "ది బాంబే సెంటినెల్"లోను జర్నలిస్ట్‌గా చేరారు. "బ్లిట్జ్", "భారత్" పత్రిక లలో కార్టూన్లు గీయడం మొదలు పెట్టారు. 1951లో ప్రముఖ కార్టూ నిస్ట్ కె.శంకర్ పిళ్ళై అబూను తన "శంకర్స్ వీక్లీ"లో పనిచేయ వల సిందిగా ఢిల్లీకి ఆహ్వానించారు. 1953లో లండన్‌లోని "ది స్టార్" పత్రిక సంపాదకుడు ఫ్రెడ్ జోన్ ఆయనను లండన్‌కు రావలసినదిగా ప్రోత్సహించారు. ఆయన తన 32వ యేట లండన్‌లో అడుగు పెట్టారు. లండన్ చేరిన వెంటనే అబూ పంచ్, డైలీ స్కెచ్, ఎవెరీబడీస్ లండన్ ఒపినియన్, ఈస్టర్న్ వరల్డ్ మొదలైన పత్రికలకు అబ్రహాం అనే కలం పేరుతో కార్టూన్లు వేయడం ఆరంభించారు.1956లో ట్రిబ్యూన్ పత్రికలో ప్రచురింప బడ్డ ఆయన రెండు కార్టూన్లను చూసి ప్రపంచంలో అతి పురాతనమైన ఆదివారం వార్తా పత్రిక "ది అబ్జర్వర్" సంపాదకుడు డేవిడ్ ఏస్టర్ ఆయనకు తన పత్రికలో రాజకీయ కార్టూనిస్టుగా స్థిరమైన ఉద్యోగాన్ని ఇచ్చారు. ఆయన సలహాపై అబ్రహాం అనే కలం పేరును తన చిన్ననాటి ముద్దుపేరు "అబూ"గా మార్చు కున్నారు.అబూ బ్రిటిష్ సంస్కృతిలో మునిగి పోయి వాడి, వేడి రాజకీయ కార్టూన్లను గీశారు. ది గార్డియన్ పత్రిక అబును "త్రికరణ శుద్ధిగా వామపక్ష భావ జాలాన్ని నమ్మి ప్రభుత్వానికి పక్కలో బల్లెంలా తయారైనాడని" అభివర్ణించింది.1962లో శాతం క్యూబాలో



చేగువేరా చిత్రాన్ని గీశారు. 1966 సెప్టెంబరులో అబూ ది గార్డియన్ పత్రికలో చేరారు. ట్రిబ్యూన్ పత్రికకు వారం వారం కార్టూన్లను వేశారు. 1968లో వియత్నాం యుద్ధంపై వెలువడిన "వర్డిక్ట్స్ ఆఫ్ వియత్నాం" అనే కార్టూన్ల సంకలనానికి సంపా దకత్వం వహించారు.అబూ 1969లో భారత దేశానికి తిరిగి వచ్చారు. ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పత్రికలో 1981 వరకు రాజకీయ కార్టూనిస్టుగా పని చేశారు. 1970లో ఆయన తీసిన షార్ట్ ఫిలిం నో ఆర్క్ కు బ్రిటిష్ ఫిలిం ఇన్స్టిట్యూట్ ప్రత్యేక అవార్డును ఇచ్చింది. 1972-78ల మధ్య ఇతడు రాజ్యసభలో నామినేట్ సభ్యుడిగా ఉన్నారు. 1975లో భారత అత్యవసర స్థితి విధించినపుడు పత్రికా స్వేచ్ఛను రద్దు చేశారు. అబూ ఈ చర్యతో ఇందిరా గాంధీ పై ఉన్న అభిమా నాన్ని కోల్పోయారు. పత్రికా రంగంలో పని చేసే వారు కొంత మంది, ఎమర్జెన్సీ రోజులలో వంగమంటే, నేలన పడి పాకారని ఒక అపప్రధ ఉన్నది. అటువంటి చెడ్డపేరు, అబూ అబ్రహంకు గాని ఆయన పని చేసిన ఇండియన్ ఎక్స్ ప్రెస్ కు గాని రాలేదు. ఆయన ధైర్యంగా ఉండి తన కార్టూన్లను తాను వేస్తూ, సెన్సార్ అధికారులకు అందకుండా, చాలా తెలివిగా కార్టూన్లు గీసి నెగ్గుకు వచ్చారు. ధైర్యం, నిబద్ధత ఉంటే ఎంతటి నియంత అయినా ఏమీ చెయ్య లేదని నిరూపించారు. 1977లో ఎమర్జెన్సీ సమయంలో ప్రచురించ లేక పోయిన రాజకీయ కార్టూన్లు, వ్యాసాలతో "గేమ్స్ ఆఫ్ ఎమర్జెన్సీ" అనే పుస్తకాన్ని విడుదల చేశారు. ఇంకా ఇతడు "అబూ ఆన్ బాంగ్లా దేశ్", "ప్రైవేట్ వ్యూ", "అరైవల్స్ అండ్ డిపార్చర్స్" అనే కార్టున్ పుస్తకాలను ప్రకటించారు. 1988లో వెలువడిన పెంగ్విన్ బుక్ ఆఫ్ ఇండియన్ కార్టూన్స్‌కు సంపాదకుడిగా ఉన్నారు.1981 నుండి అబూ ఫ్రీలాన్సర్‌గా వివిధ వార్తా పత్రికలకు కార్టూన్లు గీయడం ప్రారంభించారు. "సాల్ట్ అండ్ పెప్పర్" అనే స్ట్రిప్ కార్టూన్ వేయ నారంభించారు.ఎంతో మందిని తమ భావ యుక్తమైన కార్టూన్లతో కదిలించిన, ఈ ప్రముఖ వ్యంగ్య చిత్రకారుడు, 2002 సంవత్సరం డిసెంబరు 1 వ తేదీ మరణించారు. ఆయన మరణానికి సంతాప సూచకంగా రాజ్యసభ రెండు నిమిషాల మౌనం పాటించింది. అబూ అంత్య క్రియలను ప్రభుత్వ లాంచనాలతో ఘనంగా నిర్వహించారు.

# అధిక బొగ్గు ఉత్పత్తి దిశలో ఏఎల్పి

## ఏఎల్పి జి.ఎం:కొప్పుల వెంకటేశ్వర్లు



**అగ్నిధార(రామగిరి మండలం):** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం రామగుండం అర్జీ త్రీ పరిధిలో గల అడ్రియాల గని బొగ్గు ఉత్పత్తి,రవాణా వివరాలను వెల్లడించిన అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.వారు మాట్లాడుతూ అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ కి నవంబర్ నెలలో నిర్దేశించిన 0.08 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 0.23 లక్షల టన్నులు అనగా 274 శాతం బొగ్గు ఉత్పత్తితో పాటు 0.11 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు.అందుకు కృషి చేసిన ఉద్యోగులందరికి వారు అభినందనలు తెలియజేశారు.

సింగరేణి సంస్థ లో కొత్తగా బదిలీ వర్కర్లు గా ఉద్యోగంలో చేరుతున్న వారు సంబధిత అధికారులు, సూపర్వైజర్లు,సీనియర్ ఉద్యోగుల సలహాలు,సూచనలు పాటిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని కోరారు.

# అలరించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం.



**అగ్నిధార న్యూస్ కామన్పూర్ :** కమాన్‌పూర్ జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో 1993-98 వరకు చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం స్థానిక మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. సుదీర్ఘకాలం తర్వాత తమ సహచర విద్యార్థులను కలుసుకున్న వారంతా ఒకరి యోగక్షేమాలు మరొకరు కనుక్కొని ఆత్మీయంగా పలకరించుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. పాఠశాల విద్యాభ్యాసంలో తమ మద్రాస్ స్మృతులను మరో మారు వేసుకున్నార. ఆట-పాటలు, సాంస్కృతి కార్యక్రమాలతో అని మర్చిపోయి సందడి చేశారు. పాఠశాల అభివృద్ధి కోసం తమ వంతుగా చేతనివ్వడానికి తీర్మానించుకున్నారు. భవిష్యత్తులో మరోసారి ఆత్మీయ సమ్మేళన నిర్వహించాలని ఆకాంక్షించారు. వీడలేమంటూ విడిపోమంటూ ఆత్మీయంగా వీడ్కోలు తీసుకున్నారు.

# కొలుపు నకు సిద్ధమైన ముత్యాల పోచమ్మ గుడి.



**అగ్నిధార న్యూస్ కామన్పూర్ :** కమాన్ పూర్ డిసెంబర్ 1.కమాన్ పూర్ మండల కేంద్రంలో ముత్యాల పోచమ్మ గుడి కొలుపు నకు సిద్ధమైంది. ఆదివరహస్వామి వెళ్లే దారిలో పోచమ్మ కుంట కట్టపై ఈ పోచమ్మ గుడిని ఏర్పాటు చేశారు. గతంలో మంథని ఎమ్మెల్యేగా మంత్రి శ్రీధర్ బాబు ఉన్న సమయంలో ఐదు లక్షల రూపాయలను ఈ గుడికి కేటాయించారు. దీంతో ఆ గుడి నిర్మాణంలో రాజయ్య కీలక పాత్ర వహించారు. దీంతో ఐదు లక్షలతో గుడి గేటు మరియు స్లాబ్ గోడలు పూర్తయ్యాయి. ఈ నెలలో పోచమ్మ కొలుపు నకు సిద్ధమైంది. దీంతో పలు కుల బాంధవులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు.

# విధుల్లో చురుకుతనం చూయించాలి..!



## కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్

**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్,** : విధుల్లో చురుకుతనం చూపించాలి అని కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ అన్నారు. ఇటీవల శిక్షణ పూర్తి చేసుకొని ఆదివారం రోజున కమాన్ పోలీస్ స్టేషన్ కు నూతనంగా వచ్చిన కానిస్టేబుళ్లు ముత్తె ప్రకాష్ కందుకూరి వంశీకృష్ణ ,జొన్న రాజేష్ కుమార్, నర్మెటి వినోద్, కల్లేపల్లి శ్రీనాథ్, షేర్ల సరిత, బంగారు సంగీత, ఎలుకపల్లి జాహ్నవి లు ఎస్సై కొట్టే ప్రసాద్ కు విధుల్లో జాయినింగ్ లెటర్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పై అధికారుల సూచనలు సలహాలు తప్పకుండా పాటించాలని అన్నారు. క్రైమ్ జరిగిన చోట తప్పకుండా ఇన్వెస్టిగేషన్ చేయాలని సూచించారు. ప్రజలతో మమేకమై కలుపుగోలుగా ఉండాలని అన్నారు. ముఖ్యంగా ప్రతిక్షణం అలర్ట్ గా ఉండాలని అన్నారు. వీటితోపాటు ఏఎస్ఐ ఖలీల్ ఖాన్, హెడ్ కానిస్టేబుల్ బాపన్న తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం





## లక్ష మందితో పెద్దపల్లి లో బహిరంగ సభ

### ప్రైవేట్ రంగంలో వేలకోట్ల పెట్టుబడులు యువత ఉపాధికి కృషి

### ముఖ్యమంత్రి సభా స్థలి పరిశీలన

### ఏర్పాట్లపై పత్రికా సమావేశం నిర్వహించిన మంత్రులు

### రాష్ట్ర నీటిపారుదల ,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.

### రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్.

**అగ్నిధారన్యూస్,పెద్దపల్లి, డిసెంబర్ -01:** పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఈనెల 4వ తేదీన నాలుగు గంటలకు లక్ష మందితో యువ శక్తి బహిరంగ సభ కార్యక్రమం ప్రభుత్వం నిర్వహిస్తుందని, ఇందులో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొంటారని రాష్ట్ర నీటిపారుదల ,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.

పెద్దపల్లిలో ఆదివారం మంత్రుల బృందం రాష్ట్ర నీటిపారుదల ,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు, బిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,ముఖ్యమంత్రి సభాస్థలి ప్రాంగణాన్ని ప్రోటోకాల్ ప్రజా సంబంధాల ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ తో కలిసి పరిశీలించి చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు.

అనంతరం మంత్రులుమంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ,

నిన్న ప్రభుత్వం 2740 కోట్లు విడుదల చేసి మరో మూడు లక్షల రైతులకు రుణమాఫీ పూర్తి చేసిందని అన్నారు. గత ప్రభుత్వం గ్రూప్ 1 నిర్వహించ లేకపోయిందని, ప్రతిపక్షాలు అనేక ఆటంకాలు సృష్టించిన ప్పటికీ విజయవంతంగా పరీక్షలు నిర్వహించామని అన్నారు. మొదట వరంగల్లో మహిళల చేత బహిరంగ సభ నిర్వహించామన్నారు నిన్న మహబూబ్నగర్ లో రైతుల చేత, రేపు 4వ తేదీన పెద్దపల్లిలో యువ వికాసం పేరుతో నిర్వహించబోయే సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు....బీఆర్ఎస్ పరిపాలనలో కార్మికులు, కర్షకులు, ప్రజలు, ఉద్యోగులు, నిరుద్యోగులు, నానా రకాలుగా ఇబ్బందులు పడ్డారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కట్టింగుల పేరుతో క్వింటాలకు ఐదు నుండి పది కిలోల వరకు కోతలు విధించారన్నారు. నిరుద్యోగులను నిర్లక్ష్యం చేశారన్నారు. ఉద్యోగ నియామకాలు చేపట్టలేదు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఉద్యోగ నియామకాలు చేపడితే నియామకాలు అడ్డుకోవడానికి బీఆర్ఎస్ ప్రభుత్వం శతవిధాల ప్రయత్నాలు చేసిందన్నారు. ప్రజాస్వామ్యానికి నాలుగవ స్తంభమైన జర్నలిస్టుల హక్కులను నాటి ప్రభుత్వం కాలరాసిందన్నారు. ఈ ప్రభుత్వంలో జర్నలిస్టులకు న్యాయం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అన్నారు.డిసెంబర్ 4న జరిగే ముఖ్యమంత్రి సభకు పెద్ద ఎత్తున రైతులు, యువత మహిళలు పాల్గొని విజయవంతం చేయాలని , స్థానిక ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు ముఖ్యమంత్రి సభను విజయవంతం చేసేందుకు ప్రతి ఒకరు కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు.

మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ,

2023 ఎన్నికలలో తెలంగాణ ప్రజలు చారిత్రాత్మకమైన తీర్పు ఇచ్చారని, డిసెంబర్ 7న ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందని, గత సంవత్సర కాలంలో తెలంగాణ రైతులు ఎస్సీలు ఎస్టీలు, అణగారిన వర్గాలు, మహిళల మేలు కొరకు ప్రభుత్వం పని చేసిందని అన్నారు. యువతకు ఉపాధి వేగవంతంగా కల్పించాలని ఉద్దేశంతో ప్రభుత్వం 10 నెలల కాలంలో 50 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని అన్నారు. డిసెంబర్ 4న పెద్దపల్లి వేదికగా యువశక్తి కార్యక్రమం పేరుతో బహిరంగ సభ నిర్వహించి గ్రూప్ 4 అభ్యర్థులు, ఇతర పరీక్షలలో ఎంపికై ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేస్తామని అన్నారు.ప్రభుత్వంలో పోలీసులు టీచర్లు ఇంజనీర్ గ్రూప్ 1, గ్రూప్ 4 వదలవు అన్ని విభాగాలలో ఉన్న ఖాళీలను భర్తీ చేస్తున్నామని, అదే కాకుండా ప్రైవేట్ సంస్థలో యువత ఉపాధి పొందేలా అవసరమైన నైపుణ్య శిక్షణ అందించేందుకు స్కిల్ యూనివర్సిటీ, టాస్క్ సెంటర్ వంటివి ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.

రాష్ట్ర ముఖ్య మంత్రి, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రానికి వేల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయని, వీటి ద్వారా ఏర్పాటయ్యే ఐటి, ఫార్మా, మొదలగు రంగాలలో వచ్చే పరిశ్రమలో స్థానిక యువతకు ఉపాధి అందించేలా చర్యలు చేపట్టామని అన్నారు.

ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా బస్సు ప్రయాణం చేస్తున్నారని, రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిధి 10 లక్షలకు పెంపు, గృహజ్యోతి కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, సన్న రకం ధాన్యానికి 500 రూపాయల బోనస్ వంటి పథకాలు అమలు చేశామని అన్నారు. స్వాతంత్రం వచ్చిన తరువాత దేశంలోని ఏ ఇతర రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా 153 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మన రైతులు పండించారని మంత్రి తెలిపారు.

ప్రభుత్వం సన్న రకం ధాన్యానికి బోనస్ ప్రకటించడంతో ప్రైవేట్ లో అధిక ధరకు సన్న రకాల అమ్ముడు పోతున్నాయని అన్నారు. 40 లక్షల మంది రైతులకు దాదాపు 35 నుంచి 40 వేల కోట్ల ఆదాయం రానుందని అన్నారు. రైతు రుణమాఫీ కింద 4 విడత లలో 24 లక్షల మంది రైతులకు 22 వేలకోట్ల రుణమాఫీ చేశామని అన్నారు. రైతు బీమా పథకం కొనసాగిస్తున్నామని, పంటల బీమా పథకాన్ని సైతం ప్రారంభించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు.

ప్రజా సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తున్నందున డిసెంబర్ 4న జరిగే సీఎం సభకు పెద్ద ఎత్తున ప్రజలు వచ్చి విజయవంతం చేయాలని మంత్రి పిలుపునిచ్చారు.

రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ...

రాష్ట్రంలో ఇప్పటివరకు ఒక వంద పది కోట్ల మంది ఉచిత బస్సు ప్రయాణం చేశారన్నారు. గత ప్రభుత్వంలో, ఎక్కడ చూసినా అన్యాయం దోపిడీ దౌర్జన్యాలు ఉండేవన్నారు. ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బిఆర్ఎస్ బిజెపి పార్టీలు విషం చిమ్ముతున్నాయన్నారు. ప్రజలు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు వారి ప్రయత్నాలను తిప్పి కొట్టాలన్నారు.ఈ సమావేశంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణారావు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, కవ్వంపల్లి సత్య నారాయణ, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పామెలా సత్పతి, సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్, పెద్దపల్లి అదనపు కలెక్టర్ లు డి.వేణు, జే.అరుణ శ్రీ, అదనపు కలెక్టర్ , రెవెన్యూ డివిజన్ అధికారులు, నీటిపారుదల శాఖ అధికారులు, పౌర సరఫరాల శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ చాలీసా పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** వెల్దండ మండల కేంద్రంలో మాజీ సర్పంచ్ యన్నం భూపతి రెడ్డి నివాసంలో ఆదివారం నిర్వహించిన హనుమాన్ చాలీసా అయ్యప్ప స్వామి పూజలో పాల్గొనితీర్థప్రసాదాలను స్వీకరించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ భక్తి ద్వారానే ముక్తి లభిస్తుందని ప్రతి ఒక్కూ దైవ కృపకుపాత్రులు కావాలని అన్నారు.కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ ఠాగూర్ బాలాజీసింగ్ఆర్యవైశ్య మహాసభ జిల్లాఅధ్యక్షులు బచ్చు రామకృష్ణ నాయకులు. మట్ట వెంకటయ్య గౌడ్, సంజీవ్ యాదవ్,శిశుపాల్ రెడ్డి ఉప్పు ఆంజనేయులు మేడిశెట్టి సురేష్ కృష్ణారెడ్డి . శ్రీనివాస్ గౌడ్ నారాయణ నాయక్. తిరుపతి రెడ్డి. రషీద్. ఎర్ర శ్రీను ముదిరాజ్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# పంతు నాయక్ సేవలు మరువలేనివి



## ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** ఆమనగల్ మాజీ ఎంపీపీ గిరిజనుల ముద్దుబిడ్డ పంతు నాయక్ సేవలు చిరస్మరణీయమన పి సి సి సభ్యులు శ్రీనివాస్ గౌడ్, గిరిజన జాతి కోసం తన జాతి అభ్యున్నతి కోసం ఎంతగానో పోరాడిన మహానీయుడు పంతు నాయక్ అన్నారు. అలాంటి పంతు నాయక్ ఈరోజు తమ మధ్యన లేకపోవడం బాధాకరమని అన్నారు. ఆయన భౌతికంగా లేకపోవచ్చు కానీ ఆయన చేసిన సేవలు ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా ఉన్నాయని తెలిపారు. ఇవాళ ఆయన వర్ధంతి సందర్భంగా మైసిగండిలో ఆయన విగ్రహానికి పూలమాలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు శిరోలి పంతునాయక్, జ్యోతి, అరుణ్ భాస్కర్, మరియు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పొల్యూషన్ బోర్డ్ కమిటీ సభ్యులు బాలాజీ సింగ్ , మార్కెట్ కమిటీ చైర్మన్ గీతా యాటనరసింహ, కడ్తాల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బిచ్య నాయక్, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బికియ్య నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు గౌడ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు హీరా సింగ్ ,జవహర్లాల్, అనంతరెడ్డి, మోతిలాల్ నాయక్, తులసిరామ్ నాయక్ , వినోద్, కిషన్, అమర్ సింగ్, సుబ్బు దిన్, మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వసతి గృహాలలోని విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి






## బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అనిల్ కుమార్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, విద్యార్థులకు అందించే భోజనం,అల్పాహారం,కలుషితం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అనిల్ కుమార్ అన్నారు నేడు కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ బీసీ వసతి గృహాలను సందర్శించి విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది, విద్యార్థులకు కనీసం మౌలిక వసతులు కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, కిటికీలు, ఫ్యాన్లు మరుగుదొడ్లు సరిగా లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు, విద్యార్థులకు నాణ్యత గల ఆహారాన్ని అందించాలని ,ప్రతి రోజు వంట సామగ్రిని, పరిశీలించలని, మెనూ ప్రకారం అందాల్సిన ఆహారాన్ని నాణ్యత తో కూడిన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని అన్నారు.. చలికాలం దృష్ట విద్యార్థులకు, రగ్గులు, గిజర్లు అందించాలని, క్షేత్ర స్థాయిలో అధికారులు తనిఖీలు చేపట్టి విద్యార్థులకు నాణ్యత గల ఆహారం అందించేలా చర్యలు తీసుకోవాలి అన్నారు. కార్యక్రమంలో విద్యార్థి నాయకులు విక్రమ్ గౌడ్ వీరభద్ర, శ్రీనివాసులు, ఆంజనేయులు, పాల్గొన్నారు.

# మాజీ ఎంపిపి పంతు నాయక్ సేవలు చిరస్మరణీయం



## మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** ఆమనగల్ మాజీ ఎంపీపీ గిరిజనుల ముద్దుబిడ్డ పంతు నాయక్ సేవలు చిరస్మరణీయమని కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. గిరిజన జాతి కోసం తన జాతి అభ్యున్నతి కోసం ఎంతగానో పోరాడిన మహానీయుడు పంతు నాయక్ అన్నారు. అలాంటి పంతు నాయక్ ఈరోజు తమ మధ్యన లేకపోవడం బాధాకరమని అన్నారు. ఆయన భౌతికంగా లేకపోవచ్చు కానీ ఆయన చేసిన సేవలు ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా ఉన్నాయని తెలిపారు. ఇవాళ ఆయన వర్ధంతి సందర్భంగా మైసిగండిలో ఆయన విగ్రహానికి పూలమాలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో , మాజీ ఎంపిటిసి లచ్చిరాం నాయక్, ప్రియా రమేష్, మాజీ సర్పంచ్ తులసి రామ్ నాయక్, ఐక్యవేదిక అధ్యక్షులు రాఘవేందర్, పంతు నాయక్, కుమారుడు భాస్కర్ నాయక్, నాయకులు కృష్ణ, గోపాల్ రాజ్ కుమార్, అంజి, జగన్, శ్రీకాంత్, భాస్కర్, శ్రీను, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపయోగంగా పల్లె దవఖాన



## మాజీ ఉప సర్పంచ్ నర్సింహ

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** వెల్దండ మండలం చెరుకూరు మాజీ ఉపసర్పంచ్ నర్సింహ ముదిరాజ్ మాట్లాడుతూ, గ్రామంలో నిరుపయోగంగా ఉన్న పల్లె దవాఖాన

తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పల్లె దవాఖాన ప్రజలకు మేలు జరుగుతుంది అనే ఉద్దేశ్యంతో గ్రామ పంచాయతీలకు ఈ దవా ఖానాలను ఇవ్వడం జరిగింది అనికానీ చెరుకూరు లోని పల్లె దవఖాన పనులు పూర్తి కాకముందే తుతూ మంత్రంగా అసంపూర్తిగా పనులు చేసి ఆసుపత్రిని ప్రారంభించారు కానీ ఎలాంటి వసతులు లేకపోవడంతో ఆసుపత్రి నిరుపయోగంగా ఉంది గొర్రెలు మేకలు ఆవాసంగా మారింది ఇప్పటికైనా అధికారులు స్థానిక ఎమ్మెల్యే స్పందించి ఆసుపత్రిని ఉపయోగంలోకి తీసుకురావాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో,మాజీ వార్డు సభ్యులు సత్యమాచారి, లాలయ్య, కేశ మౌని రామచంద్రయ్య గౌడ్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యా వారోత్సవాల లో పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** మాడ్గుల మండల కేంద్రం లో నీ జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వారోత్సవాలలో భాగంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ,పొల్యూషన్ బోర్డ్ కమిటీ సభ్యులు ఠాగూర్ బాలాజీ సింగ్, వారోత్సవాలపై విద్యార్థుల ప్రదర్శన చూసి వారిలో ఉన్న పట్టుదలపై అభినందించడం జరిగింది. పెద్దలు సూదిని పద్మ రెడ్డి , మనోహర్ రెడ్డి, యాచారపు వెంకటేశ్వర్లు,అధికారులు తహసిల్దార్,ఎంపీడీవో, సూదిని శ్రీనివాస్ రెడ్డి , కొండల్ రెడ్డి , కిషన్ రెడ్డి ,డైరెక్టర్ లు జగన్ గౌడ్ ,రమేష్ గౌడ్, జంగయ్య గౌడ్, మీద్ద రాములు , నవీన్ గౌడ్ , పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

## మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామంలో దార సాయమ్మ అనారోగ్యం తో మరణించడం జరిగింది.మృతి విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు మృతురాలి కుటుంబాన్ని పరమార్శించి, మృతురాలి భర్త దార జంగయ్య కు 3000 రూపాయల ఆర్థిక సహాయం అందించారు.మృతురాలి కుటుంబానికి అన్నివిధాలా అందుబాటులో ఉంటామని భరోసా ఇచ్చారు .ఈ కార్యక్రమంలో, ఆలయ ఛైర్మెన్ కొమ్మగోని రవిగౌడ్,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి,దేవాలయ వైస్ చైర్మెన్ శ్యామ్ సుంధర్ రెడ్డి , కాంగ్రెస్ ఎస్సీ సెల్ గ్రామ అధ్యక్షుడు గుమ్మకొండ మహేందర్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎముక శ్రీహరి,కుర్వ సంఘం అధ్యక్షుడు చిక్కొండ బీరయ్య,నాయకులు పెరుమాల్ల శ్రీశైలం, మొక్తాల బాల్ జంగయ్య,డొక్కా జంగయ్య,పట్టపర్ల సత్యనారాయణ గౌడ్, నాప బీరయ్య,కొమ్మగోని వెంకటయ్య గౌడ్, తోటపల్లి నర్సింహా, తోటపల్లి కృష్ణ,చిక్కొండ శ్రీశైలం,డొక్కా బాలరాజ్,తాడెం లింగం, తాడెం ఆంజనేయులు,మదన శ్రీను,రాచకొండ నరసింహ,గుమ్మక్కొండ ప్రభాకర్, గుమ్మకొండ నిరంజన్, గుమ్మకొండ ఎట్టయ్య, ఎముక జంగయ్య, కుమ్మరి శ్రీను, జమ్ముల కృష్ణ, నాప రమేష్, బోయ యాదయ్య, కుమ్మరి నితిన్,బోయ అభిరామ్, గుమ్మకొండ వెంకటయ్య, దార గణేష్, చిలుక రుక్కయ్య, మొక్తల పెద్ద యాదయ్య, చిన్న యాదయ్య, పవన్, డొక్కా శ్రీశైలం,డొక్కా కృష్ణ,రమణ, రాఖీ, మల్లేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలంలోని అన్నదాన సత్రాన్ని సందర్శన



## మంత్రి సీతక్క ఎమ్మెల్యే. వంశీకృష్ణ

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి):** శ్రీశైలం.మల్లికార్జున స్వామి వార్లను రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రివర్యులు సీతక్క అచ్చంపేట.ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆదివారం దర్శించుకున్నారుఅనంతరం శ్రీశైలం మల్లికార్జున అన్నదాన సత్రాన్ని సందర్శించారు ఈ సందర్భంగా మంత్రివర్యుల తో పాటు ఎమ్మెల్యే వంశీకృష్ణను నాగర్ కర్నూలు జిల్లా ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ మేడిశెట్టి సురేష్. ఉప్పు ఆంజనేయులు శాలువాలతో సన్మానించి జ్ఞాపికను అందించారుసత్రాన్ని పరిశీలించిమంత్రి మాట్లాడుతూ శ్రీశైలం స్వామివారి దర్శనానికి వచ్చే అన్ని వర్గాల వారికి సేవలు అందించాలని మీరు చేస్తున్నటువంటి సేవలు అభినందనీయమని మంత్రి అభినందించారు కార్యక్రమంలో, పి ఆర్ ఓ రాజయ్య ఉన్నారు.

# వివాహా రిసెప్షన్ కు రావాలని ఎమ్మెల్సీ కవితకు ఆహ్వానం



## ఉప్పల చారి ట్రబుల్ ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** భారత జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కి తన చిన్న కుమారుడు డాక్టర్ అనిల్ రిసెప్షన్ కి ఆహ్వానాన్ని అందించినమిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ఈనెల 08వ తేదీన తలకొండపల్లి చౌరస్తా, రంగారెడ్డి జిల్లా లో జరగనున్న డాక్టర్ ఉప్పల అనిల్ – డాక్టర్ భావన వివాహ రిసెప్షన్ (విందు) కు రావలసిందిగా భారత జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితక్క ని నందిని నగర్,హైదరాబాద్ వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉప్పల వెంకటేష్ అన్న సైన్యం దారమోని గణేష్ ,సిద్ధమోని రమేష్ గౌడ్, బుచ్చి బాబు,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టిపిసిలో వివాహిత ఆత్మహత్య



**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీకి చెందిన దీప్తి,( 28) అనే మహిళ కుటుంబ కలహాలతో శనివారం రాత్రి ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన చోటుచేసుకుంది. ఎన్ టి పి సి ఎస్ ఐ ఉదయ్ కిరణ్ వివరాలు సేకరించి దర్యాప్తు చేస్తున్నారు. కాగా మృతురాలికి రెండు సంవత్సరాల కుమారుడు ఉన్నాడు

# ఏజెన్సీ ఎస్సీలకు హక్కులు కల్పించాలి





## రైతు లేనిదే రాజ్యం లేదు
## రైతు క్షేమమే – దేశ క్షేమం
## అన్నం పెట్టే రైతన్నలను ఆదుకోవాలి
## సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు
## మార్షల్ దుర్గం నగేష్

**అగ్నిధార న్యూస్, (హైద్రాబాద్):** తాతల తండ్రుల కాలం నుండి ఏజెన్సీ 5వ షెడ్యూల్డు ప్రాంతాల్లో ఎస్టీలతో మమేకమై నివసిస్తున్న ఎస్సీలకు ఏజెన్సీ పై హక్కులు కల్పించాలని, వారు సాగు చేసుకుంటున్న పోడు భూములకు, సాగుభూములకు హక్కు పత్రాలు ఇప్పించాలని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్ కోరారు. ఈ మేరకు ఆదివారం తెలంగాణ రైతు సంక్షేమ సమితి చైర్మన్ జస్టిస్ చంద్రకుమార్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సూర్య కిరణ్ అధ్యక్షతన నిర్వహించిన రైతు సంక్షేమ సమితి 5వ వార్షికోత్సవ సదస్సుకు ఆయన హాజరై మాట్లాడారు. రైతు లేనిదే రాజ్యం లేదు, రైతు క్షేమమే దేశ క్షేమం, పాలకుల నిర్లక్ష్యం వల్ల దేశానికి అన్నం పెట్టే రైతన్నల జీవితాలు దయనీయ పరిస్థితుల్లో ఉన్నాయని, అన్నదాతలను ఆదుకోవాలనే తలంపుతో తెలంగాణ రైతు సంక్షేమ సమితి సంఘాన్ని స్థాపించి, రైతులకు అండగా ఉంటూ, రైతుల సమస్యలను పరిష్కరించాలని పోరాటం చేస్తూ ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబాలకు తమ వంతు ఆర్థిక సహాయం అందిస్తున్న జస్టిస్ చంద్రకుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఏజెన్సీ దళితుల సమస్యలు వివరించారు. ఏజెన్సీ 5 వ షెడ్యూల్డ్ ప్రాంతాల్లో నివసిస్తున్న దళితులకు పుట్టిన భూమిపై హక్కులు లేక రాజకీయ రిజర్వేషన్ లేక ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధికి నోచుకోక దయ పరిస్థితుల్లో ఉన్నారని ఆవేదన చెందారు. భారత రాజ్యాంగం ఆర్టికల్ 14,19,21 ద్వారా దేశంలో పుట్టిన ప్రతి పౌరునికి జీవించే కల్పించిందని , వారికి కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు ఉండడానికి ఇల్లు, తినడానికి తిండి, కట్టుకోవడానికి బట్ట, విద్య, వైద్యం మొదలైన మౌలిక సదుపాయాలు కల్పించాలని రాజ్యాంగం చెబుతోందని తెలిపారు. ఎన్నో ప్రభుత్వాలు, ఎంతోమంది పాలకులు వీరి ఓట్లను వేయించుకుని, ప్రజా ప్రతినిధుల ఐయిన తర్వాత ఏజెన్సీ దళితులను పట్టించుకోవడం లేదని గుర్తు చేశారు. జస్టిస్ చంద్రకుమార్ నేతృత్వంలో నిర్వహిస్తున్న తెలంగాణ రైతు సంక్షేమ సమితి అండగా నిలవాలని వారికి ప్రత్యామ్యాయం చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముడిమడుగుల మల్లన్న, కవి రచయిత ఏలేశ్వరం వెంకటేష్ , సామాజిక ఉద్యమకారులు ఉమా మహేశ్వర రావు, ఎరుకల రాజన్న, దుర్గం లింగయ్య, రాష్ట్రంలోని వివిధ ప్రజా సంఘాల నాయకులు, వివిధ జిల్లాల ప్రజా సంఘాల నాయకులు, రైతులు మహిళలు పాల్గొన్నారు

# ములుగు జిల్లాలో భారీ ఎన్ కౌంటర్

## నాడు తప్పించుకున్న మావోయిస్టులు..
## నేడు దెబ్బకొట్టిన పోలీసులు..!

**అగ్ని ధార న్యూస్ ,(ఏటూరు నాగారం):** ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం చెల్పాక వద్ద జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో ఏడుగురు మావోయిస్టులు మృతిచెందిన విషయం తెలిసిందే. ఇల్లందు– నర్సంపేట ఏరియా కమిటీ దళంగా పోలీసులు గుర్తించారు. ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన వారిలో ఇల్లందు – నర్సంపేట ఏరియా పార్టీ కార్యదర్శి, తెలంగాణ స్టేట్ కమిటీ మెంబర్ కుర్సం మంగు అలియాస్ భద్రు(35) అలియాస్ పాపన్న, ఏటూరునాగారం మహదేవ్‌పూర్ ఏరియా కమాండర్ ఈగోలపు మల్లయ్య అలియాస్ మధు(43)తో పాటు దళ నాయకులు ముస్సాకి దేవల్ అలియాస్ కరుణాకర్(22), దళ సభ్యురాలు ముస్సాకి జమున(23), జైసింగ్(24), కిషోర్(22), కామేష్(23) ఉన్నారు. ఆదివారం తెల్లవారుజామున పోలీస్ కూంబింగ్ దళాలకు చెల్పాక వద్ద ఎదురుపడటంతో ఎదురు కాల్పులు మొదలయ్యాయి. కాల్పుల అనంతరం పోలీసులు ఘటనా స్థలంలో ఏడుగురు మావోయిస్టుల మృతదేహాలను గుర్తించారు. రెండు %ూఖ%– 47 రైఫిల్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దళ కమాండర్ బద్రుతో పాటు మరో ఆరుగురు మావోయిస్టులు హతమయ్యారు. బద్రుపై రూ.20 లక్షల రివార్డు ఉంది. గుత్తికోయ సామాజిక వర్గానికి చెందిన బద్రు స్వస్థలం ఛత్తీస్‌గడ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా చెరమంగి. ఏగోళపు మల్లయ్య అలియాస్ మధుది పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం రాజాపూర్ గ్రామం. ముస్సాకి దేవల్ అలియాస్ కరుణాకర్ స్వస్థలం బీజాపూర్ జిల్లా ఉసూర్ గ్రామం. అలాగే మిగతా నలుగురు మావోయిస్టు సభ్యులైన ముస్సాకి జమున, జైసింగ్, కిషోర్, కామేష్‌లు కూడా ఛత్తీస్‌గడ్‌కు



చెందినవారే కావడం గమనార్హం.

**అంతా యువరక్తమే..!** మృతి చెందిన ఏడుగురు మావోయిస్టులలో 24 ఏళ్లలోపు ఉన్న వాళ్లు ఐదుగురు ఉండటం గమనార్హం. దశాబ్దన్నర కాలం తర్వాత ములుగు జిల్లాలో జరిగిన భారీ ఎన్ కౌంటర్ ఇదే. పోలీసు ఇన్‌ఫార్మర్లుగా వ్యవహరిస్తున్నారనే నెపంతో గత నెల 21 అర్ధరాత్రి సమయంలో ములుగు జిల్లా వాజేడులో పెనుగోలు కాలనీలో పేరూరు పంచాయతీ కార్యదర్శి ఉయికా రమేశ్, ఆయన సోదరుడు ఉయికా అర్జున్‌ను మావోయిస్టులు హతమార్చారు. వెంకటాపురం–వాజేడు ఏరియా కమిటీ కార్యదర్శి శాంత పేరిట మావోయిస్టులు రెండు లేఖలను మృతదేహాల వద్ద వదిలి వెళ్లారు. ఈ ఘటన ములుగు జిల్లాలో రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ క్రమంలోనే ఏటూరునాగారంలో ఆదివాసీలు మావోయిస్టులకు వ్యతిరేకంగా ర్యాలీ సైతం నిర్వహించారు. శనివారం ఏటూరునాగారం, వెంకటపూర్, వాజేడుల్లోనూ మావోయిస్టులకు వ్యతిరేకంగా బ్యానర్లు వెలిశాయి.

**బద్రు కోసం ఏళ్లుగా అన్వేషణ.. పక్కా సమాచారంతో అటాక్**ములుగు జిల్లా ఏటూరునాగారం, వాజేడు, నూగూరు వెంకటాపురం అడవుల్లో మావోయిస్టు దళాలు సంచరిస్తున్నట్లుగా పోలీసులకు పక్కా సమాచారం చేరింది. ఈ నేపథ్యంలో పెనుగోలు ఘటన తర్వాత కూంబింగ్‌ను తీవ్రతరం చేశారు. స్పెషల్ పార్టీ, గ్రేహౌండ్స్ బలగాలు అడవిని జల్లెడపడుతున్నాయి. ములుగు, భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల యాక్షన్‌టీం కమాండర్‌గానూ పనిచేసిన బద్రు 2022లో 20 రోజులు తాడ్వాయి అరణ్యంలో సంచరిస్తున్నట్టు నిఘావర్గాలు నాడు పసిగట్టాయి. ఆ సమాచారంతో స్పెషల్ పార్టీ, గ్రేహౌండ్స్ బలగాలు అడవిని జల్లెడపట్టాయి. వీరాపూర్ అటవీ ప్రాంతంలో దళాలు సేదతీరుతున్న సమయంలో పోలీసులు అక్కడికి చేరుకునేందుకు యత్నిస్తుండగా సెంట్రీ టీం అప్రమత్తమైంది. మావోయిస్టులు డెన్‌ను ఖాళీ చేసే క్రమంలో నిత్యావసరాలు, సామగ్రిని వదిలేసి వెళ్లారు. అయితే కూంబింగ్ నిర్వహిస్తున్న పోలీసులు అతి సమీపంలోకి రావడంతో కాల్పులు ప్రారంభించారు. పోలీసులు కూడా ఫైరింగ్‌కు దిగారు. సుమారు 15 నిమిషాలపాటు ఇరువర్గాల మధ్య కాల్పులు జరిగాయి. పోలీసులకు చిక్కకుండా బద్రు టీం తప్పించుకుంది. అయితే ఈ సారి మాత్రం పోలీసులు పక్కా సమాచారం, వ్యూహంతో మావోయిస్టులపై తుపాకీ తూటాలతో దాడి చేశారు.

# మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ



**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** పాలకుర్తి మండలం కుక్కల గూడుర్ గ్రామానికి చెందిన అవినాష్ నల్లపు, బడుగు సాగర్, కుదిరే సాగర్ లు ఇటీవల బైక్ ప్రమాదంలో మరణించగా విషయం తెలుసుకున్న రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ ఆదివారం నాడు మృతుల కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని కోరుతూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా నింపి ఏమైనా అవసరాలు ఉంటే తనని సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# కాపుల పల్లి గ్రామ శివారులోకోడిపందాల స్థావరం పైటాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి



**అగ్నిధారన్యూస్ రామగుండం కమిషనరేట్ గోదావరిఖని డిసెంబర్2**రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి పోలీస్ స్టేషన్ పరిధి కాపుల పల్లి గ్రామ శివారు లో రహస్యంగా డబ్బులు పందెం గా పెట్టి లో కొంత మంది పందెం రాయుళ్లు పందెం కోళ్ల తో పందెలకు పాల్పడుతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు పెద్దపల్లి టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రమేష్ బాబు ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ ఎస్ఐ రాజేష్ మరియు సిబ్బంది తో కలిసి ఆకస్మిక దాడి నిర్వహించి పందెం పెట్టుకొని కోడిపందాలు ఆడుతున్న ఏడుగురు నిందితులను పట్టుకోవడం జరిగింది వారి వద్ద నుండి 13 పందెం కోళ్లు ,60 కత్తులు, 05 మొబైల్స్ మరియు 6530/– నగదు స్వాధీనంచేసుకోవడం జరిగింది. తదుపరి విచారణ నిమిత్తం పెద్దపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది.పట్టుబడిన వారి వివరాలు

తాళ్ల. రాములు (52) యాదగిరి. అనిల్(30), రావుల. మధునయ్య (50) వెంకటేష్(40), మూల.మహేందర్(23), బుడగడ్డ.నరసయ్య(40), మైదాంపల్లి రవితేజ(22), మైదంపల్లి రవితేజ(22), పరారీలో మరి కొంతమంది ఉన్నారని పోలీసులు తెలిపారు.

# ప్రపంచంలోనే అద్భుతం భారత రాజ్యాంగం

### దేశ ప్రజలకు దిక్సూచి భారత రాజ్యాంగం

### పూలే అంబేద్కర్ జ్ఞానమాల ప్రారంభం,

### మహాత్మ జ్యోతిరావు పూలే,బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఘన నివాళులు

### మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరీ, పరికిపండ్ల నరహరి ఐఏఎస్

### ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ కోఆర్డినేటర్ ఎస్ వరుణ్ కుమార్,

**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** ప్రపంచంలోనే భారతరత్న ప్రపంచ మేధావి బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అద్భుతమని సీనియర్ ఐఏఎస్ అధికారి మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ పరికిపండ్ల నరహరి అన్నారు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్, ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం గోదావరిఖని పట్టణంలోని మహాత్మ జ్యోతిరావు పూలే, బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు, పరికిపండ్ల నరహరి ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ కోఆర్డినేటర్ ఎస్ వరుణ్ కుమార్ సంఘం నాయకులతో కలిసి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు, అనంతరం, పూలే అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా పరికిపండ్ల నరహరి మాట్లాడారు, బాబాసాహెబ్ అంబేద్కర్ గురువైన మహాత్మా జ్యోతిరావు పూలే, పేరిట బాబాసాహెబ్ అంబేద్కర్ పేరిట జ్ఞానమాల కార్యక్రమాన్ని ప్రారంభించడం గొప్ప విషయమని అన్నారు, పూలే అంబేద్కర్ చేసిన సేవలను ప్రజలకు తెలిపి చైతన్యవంతులను చేయాలన్న సదుద్దేశంతో ఆలిండియా అంబేద్కర్ సంఘం చేపట్టిన పూలే అంబేద్కర్ జ్ఞాన మాల కార్యక్రమాన్ని పరికిపండ్ల నరహరి అభినందించారు, చాలా గొప్ప కార్యక్రమాన్ని ప్రతి వారం వారం ఈ కార్యక్రమం చేపట్టడం వల్ల అనగారిన వర్గాలను చేతనవంతం చేసి బాబాసాహెబ్ అంబేద్కర్ మహాత్మ జ్యోతిరావు పూలే చేసిన సేవలను అన్ని వర్గాల ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు కార్యక్రమం ఉపయోగపడుతుందన్నారు , అంబేద్కర్ పులేని ఆదర్శంగా తీసుకొని అన్ని వర్గాల ప్రజలు ప్రజలను చైతన్యవంతం చేయడమే భారత రాజ్యాంగానికి ఇచ్చిన గొప్ప గౌరవం అన్నారు, బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగం అద్భుతమన్నారు, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జాతీయ కోఆర్డినేటర్ ఎస్. వరుణ్ కుమార్, మాట్లాడారు, ప్రజలందరినీ చైతన్యవంతం చేయాలని దేశంతో గొప్ప కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు అదేవిధంగా భారత రాజ్యాంగాన్ని తెలుగులో అనువదించడం జరిగిందని దీనిని ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు అందరూ సహకరించాలన్నారు,

**ఒక లక్ష, పూలే, అంబేద్కర్ పుస్తకాలను పంపిణీకి కృషి చేస్తా ౦ధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ సీనియర్ ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి**

.ారత రాజ్యాంగం రాసిన బాబా సాహెబ్ అంబేద్కర్ తన గురువైన మహాత్మ జ్యోతిరావు పూలే పేరిట లక్ష పుస్తకాలు ప్రింట్ చేయించేందుకు అన్ని విధాల సహకరిస్తానని మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరీ పరికిపండ్ల నరహరి హామీ ఇచ్చారు, అందుకు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, ఆలయ ఫౌండేషన్ సభ్యులు క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు, లక్ష పుస్తకాలు పంపిణీకి కృషి చేస్తున్నట్టు ప్రకటించిన ఐఏఎస్ ఆఫీసర్ నరహరి కి ఆల్ ఇండియా అంబేద్కర్ యువ సంఘం కృతజ్ఞతలు తెలిపింది, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సీనియర్ జర్నలిస్టు, బొంకూరి మధు, ఆలిండియా అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్ ల అధ్యక్షతన జరిగిన వివిధ కార్యక్రమాలలో, సింగరేణి ఆర్జీవన్, అడిషనల్ మెడికల్ ఆఫీసర్, కిరణ్ రాజ్ కుమార్, గోదావరిఖని వన్ టౌన్ సిఐ, ఏ ఇంద్రసేనారెడ్డి, బిజెపి రామగుండం నియోజకవర్గ ఇన్చార్జి, కందుల సంధ్యారాణి, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, ఉపాధ్యక్షులు మైస రాజేష్, కాంపల్లి సతీష్, రాష్ట్ర కార్యదర్శి మంతెన లింగయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఇరుగురాల కృష్ణయ్య సీనియర్ హైకోర్టు అడ్వకేట్ గొర్రె రమేష్ కార్పొరేటర్ ఐత శివ,, ఆలయ ఫౌండేషన్ సీఈవో, తీట్ల రమేష్ బాబు, డిప్యూటీ సీఈవో, మిట్టపల్లి రాజేంద్రప్రసాద్, సభ్యులు ఆర్నకొండ వెంకటేశ్వర్లు, కన్నం తిరుపతి, మల్కా రామస్వామి ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ నాయకులు, బూడిద మహేందర్, గొర్రె నర్సింగరావు, ఆకునూరు బాలంకుస్, ఇంటి బిల్లి రవీంద్ర కుమార్, ఉప్పులేటి పవన్ కుమార్, కనకం రమణయ్య, కాప్పాక రాజమౌళి, బొట్ల స్వామి, ఎండి నవాబ్, తదితరులు పాల్గొన్నారు

# మంథనిలో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం





- ఈ నెల 4 తేదీన జరగబోయే నిరుద్యోగ విజయోత్సవ సభ
- భారీ బహిరంగ సభను విజయవంతం చేయండి
- మంథని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆయిలి ప్రసాద్

**అగ్నిధార న్యూస్ మంథని** :మంథని పట్టణం మంత్రి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ఐటీ పరిశ్రమల , శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రసాద్ ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశాన్ని ఉద్దేశించి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆయిలి ప్రసాద్ మాట్లాడుతూ...ఈ నెల నాలుగో తేదీన పెద్దపల్లి జిల్లాలో జరిగే నిరుద్యోగ విజయోత్సవ సభ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి రానున్న తరుణంలో బహిరంగ సభకు జనాలను తండోపతండాలుగా తరలించి మీటింగ్ ను విజయవంతం చేయాలని నాయకులు అన్నారు. మనందరి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సూచనల మేరకు గ్రామ గ్రామం నుండి అత్యధిక సంఖ్యలో రైతులను, యూత్ కాంగ్రెస్, మహిళా సోదరిమణులు, అనుబంధ సంఘాల నాయకులు,కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులను తరలించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పెండ్రు రమ, ప్రచార కమిటీ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్,ఎరుకల ప్రవీణ్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శంకర్,మాజీ ఎంపిపి కొండ శంకర్,ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం, జిల్లా ఉపాధ్యక్షులు నూకల బానయ్య, కిసాన్ సెల్ టౌన్ అధ్యక్షులు నరెడ్ల ఓదెలు మండల, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళలు పాల్గొన్నారు.

# అధికారిక వర్ధంతి జయంతిలను నిర్వహించాలి




### మాజీ గ్రంథాలయ చైర్మన్ బొలమోని లక్ష్మయ్య

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :** తెలంగాణ మలిదశ ఉద్యమంలో ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఆత్మ బలిదానం చేసుకున్న కిష్టయ్య వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన సందర్భంగా వనపర్తి జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ లక్ష్మయ్య మాట్లాడుతూ మలిదశ ఉద్యమంలో ఆత్మ బలిదానం చేసుకున్న కానిస్టేబుల్ కిష్టయ్య వర్ధంతి జయంతి లను అధికారికంగా ప్రభుత్వం నిర్వహించాలని ఆయన అన్నారు.

డిసెంబర్ 1/2009 నా ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కామారెడ్డి పట్టణ నడిబొడ్డున పోలీస్ డ్యూటీలో ఉండి సెల్ టవర్ ఎక్కి, నా... ఈ... చావుతోనైనా ప్రత్యేక రాష్ట్రం ఏర్పడాలని జై తెలంగాణ జై జై తెలంగాణ అంటూ సర్వీస్ తుపాకీతో కనతపై కాల్చుకొని వీర మరణం పొంది తెలంగాణ తొలి అమరుడైన పోలీస్ పుట్టగొక్కుల కిష్టయ్య ముదిరాజ్, ప్రత్యేక తెలంగాణ వస్తే వెనుకబడిన తరగతుల వారు వెనుకబడిన జాతుల వారు ఆర్థికంగా రాజకీయంగా అభివృద్ధి చెందుతారని, బడుగు బలహీన వర్గాల స్థితిగతులను చూస్తూ భరించలేక ఆత్మ బలిదానానికి పూనుకున్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కొరకు పోలీస్ కిష్టయ్య వీర మరణాన్ని గుర్తింపుగా తెలంగాణ ప్రభుత్వాలు అధికారికంగా వర్ధంతి,జయంతి వేడుకలు నిర్వహించాలని, కిష్టయ్యవిగ్రహం పోలీసులకు స్ఫూర్తిగా ప్రతి పోలీస్ స్టేషన్ ఆవరణంలో విగ్ర ప్రతిష్టాపన చేయాలని,అయన కుటుంబాన్ని ఆర్థికంనో లేదా కుటుంబానికి ఉద్యోగ, ఉపాధిఅవకాశం ఇవ్వాలి అని వారన్నారు. ఈ కార్యక్రమంలో వాకిటి శ్రీధర్ డాక్టర్ పగిడాల శ్రీనివాస్ నందిమల్ల అశోక్ పుట్ట బాలరాజు నందిమల్ల యాదయ్య రాగి వేణు ఎర్ర మన్యం జానంపేట శ్రీనివాసులు ఉందేకోటి నాగేంద్రబొలెముని కృష్ణయ్య ఉందే కోటి లక్ష్మయ్య నందిమల్ల రమేష్ పిట్టల శ్రీనివాస్ దూడల రమేష్ సంతోష్ రంగం కిష్టయ్య ఆంజనేయులు అశోక్ పాల్గొన్నారు.

# ఆర్.టి.సి చోదకుడి ని పరామర్శించిన మాజీ మంత్రి



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :** వనపర్తి జిల్లా ఘనపూర్ మండలంలోని మామిడిమాడ గ్రామానికి చెందిన అనిమోని. శ్రీనివాసులు ఆర్.టి.సి డ్రైవర్కు ఇటీవల యాక్సిడెంట్ జరిగి గాయపడి మేడికోవర్ హాస్పిటల్ నందు చికిత్స తీసుకుంటున్న విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పరామర్శించి ధైర్యం చెప్పారు..

ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకొని మెరుగైన వైద్యం అందించాలని అయన వైద్యులకు సూచించారు.

# ప్రభుత్వం రేవంత్ రెడ్డి జాగీరా

### ప్రభుత్వం ఇచ్చే సొమ్ముకు నేను ఇస్తాననడం ఏంటి?

### పాలమూరు సభతో ప్రజలకు, రైతులకు ఒరిగింది ఏమీ లేదు

### ఆశగా ఎదురుచూసిన రైతులు ఆశ్చర్యపోయారు

### మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :** ఆదివారం తెలంగాణ భవన్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ, శనివారం పాలమూరులో జరిగిన రైతు పండుగ ఏడాది కాంగ్రెస్ పాలనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలు తన సొంత ఇంట్లో నుంచి ప్రజలకు ఇస్తున్నట్లు ఉన్నాయని, ఎవర్ని తొక్కుకుంటూ వెళ్తావు మంత్రులనా,భూములు ఇవ్వని గిరిజనులనా,పుల్లను, నక్కలను తోడేలను చూశాను అంటున్నావు, చూడడం కాదు చేతల్లో చూపించు నీ పనితనం అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు.ప్రభుత్వం ఏదో అభివృద్ధి చేస్తుంటే అడ్డుపడుతున్నట్లు మాట్లాడుతున్నాడు

అడ్డుపడితే తొక్కుకుంటా పోతా అంటున్నాడు ... నిధులివ్వమంటే మంత్రులను తొక్కుకుంటూ పోతాడా ? భూములివ్వని రైతులను తొక్కుకుంటూ పోతాడా ? ఈ బెదిరింపు భాష ఏంటి ?

పాలమూరు బిడ్డగా పాలమూరు మీద నీ ముద్ర ఉండాలంటే కేసీఆర్ ప్రభుత్వం గతంలో ప్రతి జిల్లాలో 400 నుండి 500 ఎకరాల ప్రభుత్వ భూమి గుర్తించి పెట్టిందిఇప్పటికే అక్కడ పలు మిల్లుల ఏర్పాటుకు కొందరు టీఎస్ఐఐసీకి ధరఖాస్తు చేసుకున్నారు అని నిజంగారేవంత్ రెడ్డికి చిత్తశుద్ది ఉంటే అక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు కల్పిస్తే ఎవరు అడ్డుకుంటున్నారు అని మాజీ మంత్రి ప్రశ్నించారు.లగచర్ల భూముల మీదనే ప్రభుత్వం ఎందుకు మంకుపట్టు పడుతుంది అని ఆయన ధ్వజమెత్తారు.ఫార్మా కాకుంటే ఇంకో విధంగా తప్పకుండా భూములు లాక్కుంటామని గిరిజనుల మీద పడడం సరైన విధానం కాదని,ప్రజాస్వామ్యం గురించి గొప్పగా మాట్లాడుతున్న సీఎం రేవంత్రెడ్డి సొంత ఊర్లో కొద్ది రోజుల క్రితం కొండారెడ్డిపల్లిలో మాజీ సర్పంచ్ సాయిరెడ్డి మరణం సంధర్భంగా విధించిన ఆంక్షలు ప్రజలు మరిచిపోలేదు. కనీసం పరామర్శకు వెళ్లనివ్వలేదు పాలమూరు వలసలను ఆపి బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పాలమూరును దానిని పచ్చగా చేసింది అని,రేవంత్ రెడ్డి చదువుకున్నప్పుడు వలసల దుస్థితిని ఎదుర్కొన్నది కాంగ్రెస్ పాలనలోనే కదా .. రేవంత్ తండ్రి మరణిస్తే స్నానాలు చేయడానికి నీళ్లు లేవని చెప్పింది రేవంత్ రెడ్డే కదా అని ఆయన ప్రశ్నించారు.పులులు చూశా, నక్కలు చూశా అని రేవంత్ రెడ్డి హూంకరిస్తున్నాడు .. మీ వీరత్వం, ధీరత్వం పనులలో చూయించండిపాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలలో పలు పంపులు బిగించి సిద్దంగా ఉన్నాయి .. ఏడాది నుండి దానిలో తట్టెడు మట్టి ఎత్తలేదుఈ ఏడాది భారీ వర్షాల నేపథ్యంలో వందల టీఎంసీల నీళ్లు సముద్రం పాలయ్యాయి ఏపీ ప్రభుత్వం క్రిష్ణా నది నుండి శ్రీశైలం ద్వారా తెలుగుగంగ, పోతిరెడ్డిపాడు ఎత్తిపోతల ద్వారా దాదాపు 400 టీఎంసీల నీటిని తీసుకువెళ్లిందిఇంత పెద్ద ఎత్తున ఈ సారి నీళ్లు వచ్చినా ఈ యాసంగికి సాగు నీరు అందే పరిస్థితి లేదుశ్రీశైలంలో ప్రస్తుతం 130 టీఎంసీలు మాత్రమే ఉన్నాయి .. మరి భీమా, నెట్టెంపాడు, కోయిల్ సాగర్, కల్వకుర్తి ఎత్తిపోతల పథకాల కింద సాగు పరిస్థితి ఏంటి ?సంబరాలు చేసిన సీఎం యాసంగి పంటలు వేయాలా ? వద్దా ? రైతులకు ఎందుకు చెప్పి రాలేదు ?ఈ ప్రభుత్వానికి ఎలాంటి ముందు చూపులేదు ఉద్దేశపూర్వకంగా కల్లాలలో ధాన్యం కొనుగోలు చేయకుండా పథకం ప్రకారం దళారులను ఆశ్రయించేలా చేస్తున్నారుఈ ఏడాదిలో కరంటు అస్థవ్యస్తంగా వచ్చిన కారణంగా, మరి ఇతర కారణాలతో రాష్ట్రంలో 568 మంది మరణాలు నమోదయ్యాయిపత్తి మద్దతుధర రూ.7521 ఉంటే .. సగటున రూ.5 వేలకు రైతులు అమ్ముకున్నారు .. ప్రభుత్వం ఎందుకు రైతుకు మద్దతుధర దక్కేలా చర్యలు తీసుకోలేదు ?మొక్కజొన్నకు ఎందుకు మద్దతుధర దక్కేలా చర్యలు తీసుకోలేదు ?కొనుగోళ్లు, భీమా వంటివి అన్ని ప్రకటనలలో తప్ప క్షేత్రస్థాయిలో కనిపించడం లేదు అని

వరి ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ అని హామీ ఇచ్చారు ... సన్నాలకు బోనస్ అని తర్వాత చెప్పారురాష్ట్రంలో 66.78 లక్షల ఎకరాలలో వరి సాగయిందిని ఇందులో 40.55 లక్షల ఎకరాలలో అంటే 61 శాతం సన్నవడ్లను ప్రభుత్వం బోనస్ ఇస్తుందని రైతులు సాగు చేశారు .. ఇందులో 4.5 లక్షల ఎకరాలలో విత్తనపు వెరైటీలను సాగు చేశారుమిగిలిన 36 లక్షల ఎకరాలలో పండిన సన్నాలు మార్కెట్ వస్తాయి అనుకున్నా .. ఎకరాకు సగటు ఉత్పత్తి ప్రకారం 22 క్వింటాళ్లు వస్తుందని ప్రభుత్వం అంచనా వేసిందిని ఈ లెక్కన 80 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి రావాలి .. తమ అవసరాల కోసం రైతులు 10 లక్షల మెట్రిక్ టన్నులు ఉంచుకున్నా .. 70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం అమ్మకానికి రావాలి ఈ లెక్కన ఏడు కోట్ల క్వింటాళ్లకు ప్రభుత్వం రూ.500 బోనస్ ఇచ్చినా రూ.35 వేల కోట్ల బోనస్ అవుతుందికేసీఆర్ ఇచ్చిన ఎకరాకు రూ.10 వేల రైతుబంధు ఇవ్వడం చేతగాని ప్రభుత్వం రూ.35 వేల కోట్ల బోనస్ ఎక్కడ ఇస్తుంది ?

రైతుబంధు ఎగ్గొట్టేందుకు వ్యవసాయ శాఖా మంత్రి ద్వారా మెల్లగా లీకులు ఇస్తున్నది

తడిగుడ్డతో మెల్లగా ప్రభుత్వం రైతుల గొంతులు కోస్తున్నది అధికారం కోసం కేసీఆర్ ఒకటి ఇస్తాం అంటే మేము రెండు ఇస్తాం అని చెప్పి మోసం చేశారుఅని.రాష్ట్రంలో ఇప్పటికి మూడు ఎన్ కౌంటర్లు అయ్యాయి .. ప్రొఫెసర్ కోదండరాం, ప్రొఫెసర్ హరగోపాల్, ఆకునూరి మురళి ఎక్కడికి పోయారు ? పదేళ్ల కేసీఆర్ పాలనలో లేని ఎన్ కౌంటర్లు రాష్ట్రంలో పునరుద్దరించబడ్డాయా ?

ఈ ప్రభుత్వం ఏదో చేస్తుంది అన్న ఆపోహాలను రైతాంగం విడిచిపెట్టాలని కోరుతున్నాం అవకాశం వచ్చినప్పుడు ఈ ప్రభుత్వానికి బుద్ధిచెప్పాలి ఆయన అన్నారు.



# ఖనిలో బిఆర్ఎస్ బంద్ు పిలుపు

## 4న ఖని బిఆర్ఎస్ కార్యాలయంలో నిరసన దీక్ష.... చందర్



**అగ్నిధారన్యూస్ గోదావరిఖని,డిసెంబర్2** గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఆదివారం ఏర్పాటుచేసిన సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాదిగా వస్తున్న గత ప్రభుత్వం అమృత్, సిఎం గ్రాంటు తదితర నిధులతో రామగుండం నియోజకవర్గంలో పలు అభివృద్ధి లో భాగంగా వివిధ పథకాల కింద నిధులు మంజూరు చేసిందని, అవే నిధులతో ప్రస్తుతం అభివృద్ధి చేస్తున్నామని పాలకులు ప్రజలను మభ్యపెడుతున్నారని చందర్ అన్నారు. కాంగ్రెస్ పాలనలో నియోజకవర్గంలో చిరు వ్యాపారులను ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే విధంగా కూల్చివేతలు ప్రారంభించి రోడ్డున పడేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సుందరీకరణ రోడ్డు వెడల్పు పేరుతో వందలాదిమంది చిరు వ్యాపారులు రోడ్డున పడ్డారని అభివృద్ధికి టిఆర్ఎస్ పార్టీ అడ్డుకోవడం లేదని అలాగాని చిరు వ్యాపారులకు నష్టం చేస్తే కోరుకునేది లేదని హెచ్చరించారు. చీర వ్యాపారులకు నష్టపరిహారం చెల్లించాలని, ప్రత్యామ్నాయ మార్గాలు చూపించిన తర్వాతే కూల్చివేతలు చేపట్టాలని, అందుకు ఇక్కడి పాలకుల వైఖరికి నిరసనగా మూడవ తారీఖున బంధు పిలుపునిస్తున్నామని పేర్కొన్నారు.

ప్రజా పాలన కాంగ్రెస్ నిరంకుశ పాలన ఏడాది అయిన సందర్భంగా ప్రజా సంబరాలు పేరుతో విజయోత్సవ సభలు పెట్టడం హాస్యాస్పదమన్నారు. గత ఏడాదిలో రైతులకు రుణమాఫీ చేయలేదని, తులం బంగారం కళ్యాణ్ లక్ష్మి ఇవ్వలేదని, పెన్షన్లు, మహిళలకు 2500, రైతుబంధు ఇవ్వనందుకు విజయోత్సవ సభలా అని అన్నారు. ఏడాది కాలంలో ప్రజలు రైతులు మహిళలు నిరుద్యోగులను మోసం చేసినందుకు కాంగ్రెస్ ప్రజాపాలన నిరంకుశ పాలన వైఖరికి నిరసనగా 4న గోదావరిఖని బిఆర్ఎస్ కార్యాలయంలో నిరసన దీక్ష చేపడుతున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు మూల విజయా రెడ్డి, గోపు ఐలయ్య యాదవ్, ఆముల నారాయణ, గాదం విజయ, కల్వచర్ల కృష్ణవేణి, బాదె అంజలి, నారాయణదాసు మారుతి, మెతుకు దేవరాజ్, గుంపుల లక్ష్మి, ముద్దసాని సంధ్యారెడ్డి, పిల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ అధ్యాపక మద్దతు కోరిన ఎమ్మెల్సీ అభ్యర్థి



**అగ్నిధారన్యూస్ గోదావరిఖని డిసెంబర్2:** ఆదివారం రోజు గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో టిఎల్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సుద్దాల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఉమ్మడి కరీంనగర్ అదిలాబాద్ నిజాంబాద్ మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పోకల నాగయ్య హాజరై పాత్రికేయ సమావేశంలో మాట్లాడుతూ... నేను ఉపాధ్యాయ అధ్యాపకుల నిరుద్యోగ పూర్తి మద్దతుతో ఎమ్మెల్సీ బరిలో నిలుస్తున్నానని, తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయుల పక్షాన పోరాడి సమస్యల పరిష్కారానికి మేమంతా కృషి చేశామని గత 18 సంవత్సరాల నుండి పోరాడుతూ ఉన్నామని మన సమస్యల్ని మనమే పరిష్కరించుకునే విధంగా చట్టసభల్లో ప్రైవేటు అధ్యాపకు నుంచి ఒకరిని పంపించారని ఆలోచనతోనే నన్ను ఈ బరిలో నిల్చబెట్టారని అందరూ ప్రైవేటు ఉపాధ్యాయ అధ్యాపక నిరుద్యోగులు అందరు కూడా నాకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి మద్దతు తెలిపాలని సమావేశంలో ప్రతి ఒక్కరిని పేరుపేరునా వేడుకుంటున్నాను మరియు ఎన్రోల్మెంట్ అరక రాష్ట్ర ప్రభుత్వం మరో అవకాశం ఇవ్వడం జరిగిందని డిసెంబర్ 9 చివరి తేదీన ముగుస్తుందని ఈ లోగా ఇంకా ఎన్రోల్మెంట్ చేయనివారు త్వరగా చేసుకొని రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్ ఉపయోగించుకోవాలని తెలియజేశారు కార్యక్రమంలో టిఎల్ఎఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుపతిరెడ్డి, జిల్లా అధ్యక్షులు సుద్దాల శ్రీనివాస్, టి పి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆవుల రాజేష్ యాదవ్, తాయోద్దీన్, పావని శ్రీనివాస్, కేశవరెడ్డి, ఆర్ఎస్ మూర్తి, బాలరాజు, పత్తి రాజిరెడ్డి తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

# మందమర్రి పట్టణం లో అర్ధ రాత్రి ఆపరేషన్ చబుత్ర



**అగ్ని ధార న్యూస్. మందమర్రి మండలం. డిసెంబరు 1. :** యువకులు అర్ధరాత్రి రోడ్లపై అకారణంగా కనిపిస్తే చర్యలు తప్పవు మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి హెచ్చరించారు.

శనివారం అర్ధరాత్రి మందమర్రి పట్టణం లో ఉన్నతాధికారుల ఉత్తర్వుల మేరకు సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి. ఆధ్వర్యం లో మందమర్రి సర్కిల్ పరిధిలోనీ అయిదుగురు ఎస్సైలు, 25 మంది సిబ్బంది, సహాయం తో మొత్తం 05 పెట్రోలింగ్ పార్టీలుగా మందమర్రి పట్టణాన్ని అష్టదిగ్బంధం చేశారు. రోడ్లపై అర్ధరాత్రి ఆవారాగా తిరుగుతూ అనుమానాస్పదంగా ఉన్న 35 మందిని అదుపులోకి తీసుకొని కౌన్సిలింగ్ చేశారు. వీరందరి నుంచి 15 బైకులు, 1 కార్ స్వాధీనం చేసుకున్నారు. తాగి వాహనం నడుపుతూ.. పట్టుబడిన 03 మందిపై డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు.ఆవారా ఆకతాయిలకు కౌన్సిలింగ్అర్ధరాత్రి యువకులు బాతకానీలు కొడుతూ, రోడ్లమీద ఇష్టానుసారం బైకులపై తిరుగుతూ కాలనీవాసులను ఇబ్బందులకు గురిచేస్తున్న వారిపై పోలీసులు ఫోకస్ పెడుతున్నారు.తప్ప తాగి వాహనాలపై తిరుగుతూ రోడ్డు ప్రమాదాలకు కారణమవుతూ.. గొడవలు సృష్టిస్తున్న, అనుమానస్పదంగా రోడ్లపై తిరుగుతున్న వారిని ఉపేక్షించమని సిఐ హెచ్చరించారు.

# ప్రజల రక్షణ మన కర్తవ్యం గా పని చేయాలి



## బెల్లంపల్లి ఎసిపి రవికుమార్

**అగ్ని ధార న్యూస్. మందమర్రి మండలం డిసెంబర్ 1. :** ఇటీవల ట్రైనింగ్ పూర్తిచేసుకుని,రామగుండం సిపి. ఉత్తర్వుల మేరకు మందమర్రి సర్కిల్ కు కేటాయించబడిన,23 మంది పోలీస్ కానిస్టేబుళ్ళ కు మందమర్రి సర్కిల్ పరిచయ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏసీపి నూతన కానిస్టేబుల్లను ఉద్దేశించి మాట్లాడుతూ.విధుల పట్ల అంకితభావంతో ఉండాలని, విధుల నిర్వర్తించే క్రమంలో ఎటువంటి రాజీ పడకూడదని, శాంతిభద్రతలు నిర్వహించడంలో తమదైన పాత్ర నిర్వహించాలని, ప్రజల రక్షణ మన కర్తవ్యం గా పని చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి. మందమర్రి ఎస్సై రాజశేఖర్, కాసి పేట ఎస్ఐ. ప్రవీణ్, రామకృష్ణా పూర్ ఎస్ఐ. రాజశేఖర్, దేవపూర్ ఎ స్ఐ ఆంజనేయులు పాల్గొన్నారు.

# అధిక బొగ్గు ఉత్పత్తి,ఉత్పాదకత దిశలో అర్జీ త్రీ.



## అర్జీ త్రీ జి.యం:నరేంద్ర సుధాకరరావు

**అగ్నిధార(రామగిరి మండలం):** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం రామగుండం అర్జీ త్రీ పరిధిలో నవంబర్ నెల బొగ్గు ఉత్పత్తి, రవాణ వివరాలను రామగుండం అర్జీ త్రీ ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.వారు మాట్లాడుతూ నవంబర్ నెలలో ఆర్జి త్రీ ఏరియాకు నిర్దేశించిన 5.68 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 5.62 లక్షల టన్నులు అనగా 99 శాతం బొగ్గు ఉత్పత్తి తో పాటు, నిర్దేశించిన 43.10 లక్షల క్యూబిక్ మీటర్ల ఓ.బి(మట్టి)వెలికితీత లక్ష్యానికి గాను 40.25 లక్షల క్యూబిక్ మీటర్లు అనగా 93 శాతం ఓ.బి(మట్టి)వెలికి తీయడం జరిగిందని, అదేవిధంగా 6.44 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు. తదుపరి గనుల వారిగా ఉత్పత్తి వివరాలను తెలియజేస్తూ నవంబర్ నెలలో ఓ.సి.పి వన్ గనికి నిర్దేశించిన 3.28 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 2.54 లక్షల టన్నులు అనగా 78 శాతం, ఓ.సి.పి టూ గనికి నిర్దేశించిన 2.40 లక్షల టన్నుల లక్ష్యానికి గాన 3.08 లక్షల టన్నులు అనగా 128 శాతం బొగ్గు ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు.అందుకు కృషి చేసిన ఉద్యోగులందరికి వారు అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా లక్ష్యానికి అనుగుణంగా బొగ్గు ఉత్పత్తి,రవాణా చేయడానికి తగిన చర్యలు తీసుకుంటూ విధులు నిర్వహించాలని కోరారు.ఉద్యోగులందరూ బాధ్యతయుతంగా పనిచేస్తూ సింగరేణి సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను భద్రత తో సాధించడానికి కృషి చేయాలన్నారు.

# కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలపాలి



## టిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి పరంజ్యోతి

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :** టిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు సునీల్ వాల్మీకి అధ్యక్షతన ఈరోజు వనపర్తి పట్టణంలోని పార్టీ కార్యాలయం లో సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఇంటి దగ్గర టిఆర్ఎస్ పార్టీ వనపర్తి పట్టణ,వనపర్తి మండల టిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా వారియర్స్ సమావేశం ఆదివారం రోజు ఉదయం 10 గంటలకు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశానికి టిఆర్ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు మాణిక్యం వనపర్తి పట్టణ టిఆర్ఎస్ పార్టీ ప్రధానకార్యదర్శి గంధం పరంజ్యోతి పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు సోషల్ మీడియా ద్వారా ప్రజలకు తెలుపాలి ఈ సోషల్ మీడియా ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దింపే వరకు సోషల్ మీడియా ద్వారా ప్రజలకు తెలిపాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, పామాపురం సింగిల్ విండో మాజీ చైర్మన్ వాసుదేవ రెడ్డి,టిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు చిట్యాల రాము, మున్సిపల్ కౌన్సిలర్లు బండారు కృష్ణ, పెండెం నాగన్న యాదవ్, స్టార్ రహీం, యువత అధ్యక్షులుసూర్యవంశం గిరి,టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు డేగ మహేశ్వర్ రెడ్డి,

మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు ఇమ్రాన్, వనపర్తి మండల టిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులుమనీష్, మైనార్టీ అధ్యక్షులుజోయెబ్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు సయ్యద్ జమీల్, సోషల్ మీడియా వారియర్స్%ఽ% న్యాయవాది నాచనల్లి రాజు సాగర్, సోషల్ మీడియా వారియర్ మంద రాము, సోషల్ మీడియా వారియర్స్అలీ,అభి, బాలరాజు, విజ్జు, సిరివాటి శంకర్, ఖాదర్, నాగవరం నాగరాజు, ఆరిఫ్, పాషా, ఎండి ఖదీర్, సూర్యవంశం ముని కుమార్, సూర్యవంశం నరేందర్, సూర్యవంశం రామస్వామి, వజ్రాల రమేష్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు,

# టిప్పు సుల్తాన్274 వ జయంతి సందర్భంగా రక్తదాన శిబిరం



**అగ్నిధారన్యూస్ గోదావరిఖని డిసెంబర్2** స్వాతంత్రం కోసం కోసం బ్రిటిష్ వారిపై మొట్టమొదటిగా కదం తొక్కిన హజరత్ టిప్పు సుల్తాన్ 274 వ జయంతి దినోత్సవం సందర్భంగా రామగుండం కార్పొరేషన్ ముస్లిం వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో గోదావరిఖని స్థానిక లేబర్ కోర్టు దగ్గర నూరాని అరబిక్ స్కూల్లో ఆదివారం రోజున మెగా రక్తదానం శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముస్లిం వెల్ఫేర్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు షేక్ హాజీ అలీ హాజరయ్యారు, హాజీ అలీ ఈ సందర్భంగా మాట్లాడుతూ... రక్తదానం ప్రాణదానంతో సమానమని, తల్లిదండ్రులు జన్మనిస్తే మీ రక్తదానం పునర్జన్మనిస్తుందని తెలిపారు. రక్తదానం ప్రమాద బాధితుల ప్రాణాలను నిలబెడుతుందని, రక్తం అందించడమే అసలైన మానవత్వం అని, అన్ని దానాల్లో కెల్లా రక్తదానం గొప్పది అన్నారు. కుల మతాలకు అతీతంగా ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ముస్లిం వెల్ఫేర్ ఆర్గనైజేషన్ సభ్యులకు షేక్ హాజీ అలీ అభినందనలు తెలియజేశారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ట్రస్టు వైద్యులు, పట్టణ ప్రముఖులు, యువకులు, రక్త దాతలు, రక్తదానం శిబిరంలో దాదాపు 150 మందికి పైగా దాతలు రక్తం ఇవ్వడానికి ముందుకు వచ్చారు. ఈ కార్యక్రమంలో ముస్లిం వెల్ఫేర్ ఆర్గనైజేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మీరు జాకీర్ అలీ, ఉపాధ్యక్షులు సయ్యద్ జానీ యార్డ్స్, జాకీర్ హుస్సేన్, జనరల్ సెక్రెటరీ షేక్ హుస్సేన్ (బాజీ), జాయింట్ సెక్రెటరీ మోబిన్, హుస్సేన్, కోశాధికారి మోయిన్, చీఫ్ ఆర్గనైజేషన్ సెక్రటరీ మునివర్, సభ్యులు అడ్వకేట్ శానవాస్, రియాజ్ బేగ్, ఖాసీం, షరీఫ్, లేఖత్, మీరు ఫయాజ్ అలీ, తాజ్, టిప్పు, అఫ్జల్, రహమత్, షఫీ ఆటో, సయ్యద్ గౌస్.. తదితరులు పాల్గొన్నారు.

# భారీగా తరలిన మాలలు



**అగ్నిధారన్యూస్ "(సంగారెడ్డి)"** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఉన్న మాల సోదరులు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్లో నిర్వహించే మాల సింహ గర్జనకు భారీగా తరలి వెళ్లడం జరిగింది.మండలంలోని ప్రతి గ్రామంలో గల మాల సోదరులు సొంత డబ్బులతో వాహనాలను ఏర్పాటు చేసుకొని తరలి వెళ్లారు.తమ హక్కుల సాధన కోసం సికింద్రాబాద్లో నిర్వహించే సింహగర్జనకు ఖచ్చితంగా పాల్గొనాలని గ్రామ గ్రామంలోని పిల్లలు, పెద్దలు, మహిళలు ప్రతి ఒక్కరూ భారీగా తరలి వెళ్లడం జరిగింది. గత వారం రోజులుగా మండలంలోని వివిధ గ్రామాలలో మాల మహానాడు కమిటీలు ఏర్పాటు చేసి సికింద్రాబాద్లో జరిగే సింహ గర్జనకు ప్రతి ఒక్కరిని పాల్గొనేలా చేయడం జరిగింది.మాల మహానాడు కమిటీ సభ్యులు ముందుండి వివిధ గ్రామాలలోని మాలలు సింహగర్జనకు వెళ్లే విధంగా చేశారు దళిత సంఘాల నాయకులు మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు యువకులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com